Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 59

బుధవారం
ఆగస్టు,9,2023

పేజీలు - 8 వెల-రూ 5:00

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## మణిపూర్ మండుతుంటే విదేశీ పర్యటనలో మోదీ బిజీ : టీఎంసీ

న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో మంగళ వారం అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ సర్కార్‌పై విప క్షం విరుచుకుపడింది. మణిపూర్ అల్లర్లతో అట్టుడుకుతుంటే ప్రధాని విదేశీ పర్యటనకు ఎందుకు వెళ్లార ని టీఎంసీ నిలదీసింది.

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భ ంగా టీఎంసీ ఎంపీ సౌగత రాయ్ మా ట్లాడుతూ తాను బీబీసీ డాక్యు మెంటరీ, గుజరాత్ అల్లర్ల గురించి మా ట్లాడబోనని, బెంగాల్ ఎన్నికల్లో ఓటమి తర్వాత తమ రాష్ట్రానికి కేం ద్రం నిధులను నిలిపివేసిందని దు య్యబ ట్టారు.మోదీ ప్రభుత్వం మాన వీయ కోణంలో వ్యవహరించడం లేదని దుయ్యబట్టారు. బెంగాల్‌కు కేంద్రం పలుమార్లు ప్రతినిధి బృం దాలను పంపిందని, కానీ మణిపూ ర్‌కు ఒక్క ప్రతినిధి బృందాన్నీ పం పలేదని ఆ రోపించారు.



## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు..

### చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు

ఉత్తరాఖండ్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా పలు చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. మరోవైపు రాష్ట్రంలో మంగళవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. వారాంతం వరకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈమేరకు రాష్ట్రంలోని ఉత్తరకాశీ, చమోలీ, రుద్రప్రయాగ, తెహ్రీ, డెహ్రాడూన్, పౌరీ గర్వాల్, పితోర్‌గఢ్ సహా పలు జిల్లాలకు మంగళవారం ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడటంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.



## విపక్షాల విశ్వాసానికి.. ఇది పరీక్ష

### బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోడీ ఎద్దేవా దిశానిర్దేశం

న్యూఢిల్లీ, : లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇండియాలోని పార్టీలకు విశ్వాస పరీక్షేనని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. 2024 జనరల్ ఎలక్షన్‌ల కంటే ముందే సెమీఫైనల్ చూడాలని ప్రతిపక్షాల కూటమి కోరుకుంద ని అభిప్రాయపడ్డారు. ఆ సెమిఫైనల్ రిజల్ట్ ఎలా ఉందో అందరూ చూశారని అన్నారు. మంగళవారం ఉదయం బీజేపీ పార్లమెంట్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాన మంత్రి మోదీ ఎంపీలకు దిశానిర్దేశంచేశారు. లోక్‌సభ లో అవిశ్వాస తీర్మానం చర్చకు రానున్న సందర్భంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. ఈ భేటీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆ పార్టీ ఎంపీ జేపీ నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ సర్వీసెస్ బిల్లు,అవిశ్వాస తీర్మానంపై జరిగిన మాటల యుద్ధం, జరుగుతున్న పరిణామాలను ఉదహరిస్తూ మోదీ ఈ కామెంట్స్ చేశారు. ఈ భేటీలో విపక్ష కూటమిపై ప్రధానమంత్రి మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వాళ్లంతా ఒకరిపై ఒకరు అపనమ్మకంతో ఉన్నారనిఇదే వాళ్ల పతనానికి దారి తీస్తుందని జోస్యం చెప్పారు. అవిశ్వాస తీర్మానం సందర్భంగా మాట్లాడే వారి జాబితాను గుర్తు చేస్తూ వారంతా ఆఖరి బాల్‌కు సిక్స్ కొట్టాలను కుంటున్నారని ఎద్దేవా చేశారు.



న్యూఢిల్లీ, : దేశ రాజధాని ఢిల్లీలో డెంగ్యూ విజృంభిస్తోంది. గతంలో ఎన్నడూలేని విధంగా రోజురోజుకీ వ్యాప్తి వేగవంతమవుతోంది. గత వారం రోజుల్లోనే 105 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం డెంగ్యూ కేసుల సంఖ్య 348 కి చేరింది. అందులోనూ.. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ పరిధిలోని వెస్ట్, సౌత్, నజఫ్‌గఢ్ జోన్లలో అత్యధిక కేసులు నమోదయ్యాయి.



## ఓట్ల కోసం మందు పోయించను డబ్బులు కూడా అస్సలు పంచను

### మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా..మీకు సేవ చేస్తా
### మందుపోయిం..పైసలు పంచే వారిని నిలదీయండి
### సిరిసిల్ల పర్యటనలో మంత్రి కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు

రాజన్న సిరిసిల్ల, : ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలు స్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్‌లో బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఓట్ల కోసం విపక్ష నేతలు వచ్చినప్పుడు ప్రజలు నిలదీయాలి. మందు పోయించే వారిని , మాయ మాటలు చెప్పే వారిని నిలదీయాలన్నారు. 50 ఏండ్లుగా చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని నిలదీయాలి. ఓట్ల కోసం వచ్చినప్పు డు ప్రజలు చైతన్యం ప్రదర్శించాలి. పని చేసే ప్రభుత్వాలను ప్రజలు కాపాడుకోవాలి. ఓట్ల కోసం మందు పోయించి, పైసలు పంచేవారిని నమ్మొద్దు. ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను..

పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను. మందు పోయించి.. పైసలు పంచే చిల్లర రాజకీయం చేయను. ప్రజలందరికీ అండగా ఉండే బాధ్యత నాది. కేసీఆర్ సీఎంగా ఉన్నంత వరకు రాష్ట్రానికి డోకా లేదు. సెప్టెంబర్‌లో సిరిసిల్లలో మెడికల్ కాలేజీని సీఎం ప్రారంభిస్తారని కేటీఆర్ తెలిపారు. ఇదే సందర్భంగా సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. శతాబ్దాలుగా అత్యంత అట్టడుగున ఉన్నది దళితులు. దళితుల అభివృద్ధి కోసం రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. బీసీ, ఎంబీసీల్లోని 14 కులవృత్తులు చేసుకునేవారికి రూ. లక్ష సాయం అందిస్తున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెలలో 600 మంది లబ్దిదారులకు రూ. లక్ష చొప్పున సాయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల నియోజకవర్గానికి 300 మందికి రూ. లక్ష చొప్పున సాయం ఇస్తామన్నారు.గృహలక్ష్మి పథకం రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం అని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ తదితరులుపాల్గొన్నారు.



## గద్దర్ మరణంపై చర్చనీయంగా మారిన బీఆర్ఎస్ పార్టీ తీరు

హైదరాబాద్, : గద్దర్ మరణంపై అధికార బీఆర్ఎస్ పార్టీ వ్యవహరించిన తీరు చర్చనీయం గా మారింది. గద్దర్.. తెలంగాణ గొంతుక! ఉద్యమంలో ఆయన పాటకు ప్రత్యేక స్థానముంది! ప్రత్యేక రాష్ట్రం కోసం నినదించి యువతను ఉద్యమంవైపు నడిపించిన యుద్ధ నౌక! పీడితుల బతుకు పాటకు నిలువెత్తు రూపమైన ప్రజా వాగ్గేయకారుడి మరణంతో యావత్ తెలుగు సమాజం దిగ్భ్రాంతికి లోనైంది. లెఫ్ట్, రైట్ భావజాల వైరుధ్యాలను పక్కనపెట్టి.. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ వెల్లువెత్తారు. తొలుత స్పందించకుండా.. కాంగ్రెస్ నేతలు అంతా తామై వ్యవహరించడాన్ని చూసిన తర్వాత.. అనివార్య పరిస్థితుల్లోనే బీఆర్ఎస్ నేతలు స్పందించి తగిన చర్యలు తీసుకున్నారనే విమర్శలు బలంగా వెల్లువెత్తుతున్నాయి.




## కాళేశ్వరంపై కాంగ్రెస్ అనవసర విమర్శలు

### ప్రాజెక్ట్ ను పరిశీలిస్తే నిజాలు తెలుస్తాయి మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,కరీంనగర్: కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రాంతానికి వరంలాంటిదని, అయితే ఈ ప్రాజెక్టుపై విపక్షాలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాయని మంత్రి గంగుల కమాలకర్ మండిపడ్డారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించి అనేక రిజర్వాయర్ల ద్వారా నీటిని తీసుకొచ్చి పదహారు జిల్లాల్లో 42 లక్షల ఎకరాలకు నీటిని అందించే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. ఈ మేరకు పనులన్ని వేగవంతంగా పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలం చేసేందుకోసం గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోకుండా, ఒడిసి పట్టుకొని రాష్ట్రంలోని కోటి ఎకరాలకు అందించే ప్రయత్నం చేస్తుంటే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మేడారంలో జరుగుతున్న పనులు చూస్తే నీళ్లు వస్తయో! పోతయో అనేవిషయం తెలుస్తుందనీ అన్నారు.

## ప్రజానాడి




## కేసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలు...

### కాంగ్రెస్ విజయ సోపానాలు - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

(రామ కిష్టయ్య సంగన భట్ల. ).

ధర్మపురి ఆగస్టు 08 (ప్రజా మంటలు) : కేసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ సోపానాలు కాగలవని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ధర్మపురి మండలం లోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో యువకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ద్వారా జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు, ధర్మపురి పరాజిత శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వాన్ని ఆమొదిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జీవన్ రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరికలను ఆహ్వానిస్తూ, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు జీవన్ రెడ్డికి గారికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక రాష్టం కోసం ఎందరో ఆత్మ బలిదానాలు చేశారని, ముఖ్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని భావించిన యువతకు నిరాశే మిగిలిందన్నారు. అందుకే చాలాకాలం వేచి చూసి, కాంగ్రెస్ లో చేరికలకు సిద్ధం అవుతున్నారన్నారు. కస్తూర్బా, మోడల్ స్కూళ్ళ స్థాపన కాంగ్రెస్ హయాంలోనే జరిగి, సొంత భవనాలు ఏర్పరుచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. బిస్వాల్ కమిటీ నివేదిక ద్వారా 1,91,000 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని తేలితే, 89వేలు ఉద్యోగాలు ప్రత్యక్షంగా, మిగిలినవి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాల్సి ఉండగా, 33 జిల్లాలలో పాత సంఖ్యలోనే పని చేస్తున్నారని, తాత్కాలిక నిరుద్యోగ భృతిని కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఇల్లు, బట్ట, ఉపాధి కల్పన ప్రభుత్వ బాధ్యత అన్నారు. గృహలక్ష్మి పేరుతో ఇంటి స్థలం



ఉన్న వారికి 2014లో ఐదు లక్షలు ఇస్తామని చెప్పి దాన్ని ప్రస్తుతం పెంచకపోగా మూడు లక్షలకు తగ్గించారని, ఎన్నికలు దగ్గర పడుతుండటంతో రైతు రుణమాఫీ పేరుతో లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందని, వారు ఇచ్చే లక్ష రూపాయలు రైతుల వడ్డీలకే సరిపోతుందని, రైతు రుణమాఫీ వడ్డీ మాఫీగా మారిపోయిందన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారం లోకి రావడం ఖాయమని, దానికి ధర్మపురి నియోజక వర్గం మార్గ నిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... సిరిసిల్ల, సిద్దిపేట తరహాలో ధర్మపురి ఎందుకు అభివృద్ధి కావడం లేదని, ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి పరిహారం విషయంలో నిర్లక్ష్యం చేశారని, మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒక బస్ డిపో గాని, ఒక పాలిటెక్నిక్ కళాశాల గాని, ఐటిఐ కళాశాల గాని, అత్యాధునిక వసతులతో కూడిన ఆసుపత్రి గాని లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనభట్ల దినేష్ , గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు, ఉపాధ్యక్షులు విజయ్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి, వెల్గటూర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ 2 అధ్యక్షులు కుంట సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురిలో బీజేవైఎం సమావేశం



**ధర్మపురి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథి బిజేవైఎమ్ జిల్లా అధ్యక్షుడు రెంటం జగదీష్ మాట్లాడుతూ.... తెలంగాణ యువత పోరాడి, ప్రాణత్యాగం చేసి సాధించుకున్న స్వరాష్ట్రంలో 10 ఏళ్ళు అవుతున్నా, ఉద్యోగ నియామకాలు లేక, నిరుద్యోగ భృతిపై ఎటువంటి నిధులు, ప్రకటన చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ వైఖరి, నిరుద్యోగుల పట్ల తెలంగాణ రాష్ట్ర వివక్షా విధానాలను ఎండగడుతూ 11 వ తేది గురువారం 10 గంటలకు జిల్లాలోని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్ ఉపాధ్యక్షులు ఉమేష్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దివిటి శ్రీధర్ బుగ్గారం మండల అధ్యక్షులు మధు, ధర్మపురి మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, సంతోష్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు మండలోజి సూరజ్, బాకీ అనిల్, శ్రావణ్, సంగీ మాధవ్, కాశెట్టి హరీష్, ఏళ్ళయ, గంగాధర్, రాజేంద్ర ప్రసాద్, అరుణ్, శశి, రోహిత్, మరియూ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ వెతలు తీరేదెన్నడో వెంటనే చర్యలు చేపట్టాలి




**జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ భావి అవసరాల కోసం జనరల్ ప్రోవిడెంట్ ఫండ్ లో దాచుకున్న డబ్బులు, అధికారుల అలసత్వం వల్ల అవసరాలకు ఉపయోగపడకుండా పోతున్నాయని టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, శ్రీనివాస రావు విమర్శించారు. నూతన జిల్లాల ఏర్పాటు జరిగి 317 జిఓ ద్వారా ఉద్యోగుల జిల్లాల విభజన జరిగి దాదాపు 2 సంవత్సరాలు అవుతున్నా జిపిఎఫ్ విభజన జిల్లాల వారిగా జరగకపోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం లోన్, పార్ట్ ఫైనల్ కు ఆర్జీ పెట్టుకున్నా ఇప్పుడు ఇవ్వలేము అంటూ అధికారులు చెబుతున్నారని, జిల్లాల విభజన జరిగిన తర్వాత జిల్లాల వారిగా జిపిఎఫ్ విభజనలు జరిగిన సంబందిత జిల్లా అకౌంట్స్ లోకి డబ్బులు జమ కాలేదని, డబ్బులు విభజన చేసి ఉద్యోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యనిర్వాహకుడిగా సాయిని రవి



**జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చెర్మెన్ మధు యాష్కీ గౌడ్ ని కలిసి సత్కరించిన సాయిని రవి నా యొక్క నియామకానికి సహకరించిన ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ కార్గే, తెలంగాణ తల్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ లకు, నా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. కార్యనిర్వాహక సభ్యునిగా నాపై నమ్మకం వుంచి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడంలో నా వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, నియోజకవర్గ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## కౌన్సిలర్ భర్త పై కార్గిల్ చౌరస్తాలో కత్తులతో దాడి అందరూ చూస్తుండగానే దాడిచేసి పరారైన దుండగులు

**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**



కోరుట్ల పట్టణ నడిబొడ్డున చుట్టూ వందలాది మంది ప్రజలు చూస్తుండగానే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్తపై కత్తులతో దాడి చేసి పారిపోయిన సంఘటన కోరుట్లలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, 9వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి భర్త అయినా పోగుల లక్ష్మీరాజం కార్గిల్ చౌరస్తా వద్ద గల ఒక హొటల్ లో కూర్చొని ఉండగా ఆయన పై మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి కత్తితో దాడి చేశారు. దాడిలో లక్ష్మీరాజంకు మొఖంపై తీవ్ర గాయాలై రక్త స్రావం జరిగినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే అతడిని స్థానిక ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక అంబులెన్సులో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లక్షిరాజం మృతి చెందారు. కాగా దాడికి గల కారణాలు తెలియరాలేదు. సంఘటన



స్థలాన్ని కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్ పరిశించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... దాడి విషయమై విచారణ చేపడుతున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

## బాలాజీ నగర్ ఎల్లమ్మ గుడిలో అధిక శ్రావణమాస పూజలు



**జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

జనగామ పట్టణం మూడో వార్డు పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో అధిక శ్రావణమాస పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి మాదాసు రాజేశ్వర్ భార్గవ, లలితా భార్గవ ఆధ్వర్యంలో వందలాది భక్తులు అమ్మవారికి 61మంది 33 రకాల స్వీట్స్ ,పూలు పండ్లతో అధిక శ్రావణమాస వాయినాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. మహావిష్ణువు జన్మదిన నక్షత్రం ఈ మాసంలో చేసే పూజలు వ్రతాలు చాలా శుభ ఫలితాలను ఇస్తాయని భక్తుల నమ్మకం, సువాసిని పూజ నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణను డాక్టర్ మామిడాల రవి కిరణ్ –డాక్టర్ దీప దంపతులు చేశారు. మహిళలు విష్ణు సహస్ర పారాయణము ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మెరుగు సుధాకర్–సుజాత దంపతులు, మెరుగు సరోజన, మెరుగు సురేందర్–భాగ్యలక్ష్మి, మెరుగు సరిత, లగిశెట్టి పద్మావతి, దూడల శోభారాణి, గొరిగే సత్తెమ్మ, బొడ్డు లక్ష్మి, లోనే మంజుల , దోసపాటి శ్రీలక్ష్మి, మాదారపు కల్పన, గట్టు విజయ, చారబుడ్ల పావని, కంసాని సునీత, మంగ మమత, కుర్రెముల మాధవి, కన్నా సత్తెమ్మ, పోకలు అంజలి, అయిత రమాదేవి, వై. రేణుక, అంబటి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా నాయకుడు గద్దర్ మరణం సంతాపం ప్రకటించిన డా. షేక్ చాంద్ పాషా

**జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

తెలంగాణ సమాజానికి తెలంగాణ కవులకు కళాకారులకు ఉద్యమ నాయకులకు విప్లవ వీరులకు తీరని లోటు గద్దర్ అన్న మరణం అన్నిటిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా అన్నారు. పెద్దన్నతో ఉన్న అనుబంధం విప్లవ పాటలు వారి పాటల్లో అనేక ఉద్యమకారులను తయారు చేసి ఉద్యమ నాయకుడిగా గుర్తించి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు గద్దర్ అన్న పాత్ర ఎంతో ఉంది తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణగా ప్రజల తెలంగాణగా ఆశించారు. తెలంగాణ సమాజం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసి ఈరోజు మరి అకాల మరణం చాలా బాధిస్తుంది. వారికి నివాళులర్పిస్తూ గల్ఫ్ బాధిత పక్షాన వారు బొంబాయి బొగ్గు బై దుబాయ్ ఇలాంటి పాటలు పాడుతూ వలస కార్మికులకు ఎంతో ఆసరాగా నిలబడ్డ గద్దర్ అన్న ఇక లేరు అంటే నమ్మకం కలగడం లేదు. గద్దర్ అన్న ప్రతి గుండెల్లో జీవించి ఉంటాడు. 'అమర్ హై గద్దర్ అన్న' గద్దర్ అన్నకు 2018లో పక్షాన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో గల్ఫ్ బాధితుల కొరకు ఉద్యమించాలని మూడు పేజీలు నివేదిక సమర్పిస్తూ నాటి నుంచి ఎక్కడ కలిసిన మాట్లాడేవారు ఆఖరిసారిగా రెండో తారీకు జూలై ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షులు



రాహుల్ గాంధీ బహిరంగ సభలో కలిశాము. గద్దర్ అన్న ఆత్మ శాంతించాలని టిపిసిసి. యన్.ఆర్. ఐ. కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా కోరారు.

## ఈనెల 10న తెలంగాణ అమరుల ఆశయాల సాధన ఐకాస ఆధ్వర్యంలో సమావేశం




**కరీంనగర్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

తెలంగాణ అమరుల ఆశయాల సాధన" జాయింట్ యాక్షన్ కమిటీ తొలిదశ, మలిదశ ఉద్యమాల తరువాత సాధించుకున్న తెలంగాణ ఆశించిన విధంగా లేకపోవడమే గాక "పెనం పై నుండి పోయిలో పడ్డట్టు" గా తయారైంది. కనీసం రాష్ట్ర సాధన కొరకు ప్రాణత్యాగం చేసిన అమరులనైన వారి కుటుంబాలనైన పట్టించుకునే దిక్కులేదు. ఉద్యమం పేరుతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి నీళ్ళు, నిధులు, నియామకాల అంశం తో పాటు అనేక వాగ్దానాల అమలు ను తుంగలో తొక్కడమే కాకుండా అధికారానికి వచ్చిన నాటి నుండి నేటి వరకు అక్రమ సంపాద నే ధ్యేయంగా కుటుంబ సభ్యుల ఎదుగుదలనే తెలంగాణ ఎదుగుదలగా తీవ్రమైన అవినీతి ఊబిలో కూరుకుపోయిన కెసిఆర్ ప్రభుత్వాన్ని అతి త్వరలో రానున్న శాసనసభ ఎన్నికలలో మళ్ళీ ఎన్నిక కాకుండా రాష్ట్ర వ్యాప్త చివరి దశ ఉద్యమాన్ని నిర్మించడానికి "తెలంగాణ అమరుల ఆశయ సాధన" జేఏసీ రాష్ట్ర స్థాయిలో అనేక మంది ఉద్యమ కారులతో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది. 1969 నుండి 2014 వరకు జరిగిన ఉద్యమాలలో అమరులైన త్యాగ ధనుల ఆత్మలకు శాంతి కలిగేలా మనందరం కోరుకున్న సామాజిక, అకుపచ్చని, భంగాలు, ప్రజా సౌమ్య తెలంగాణ సాధించుకోవడానికి జరుగుతున్న ప్రస్తుత చివరి దశ పోరాటానికి మళ్లీ అన్ని వర్గాల ప్రజలను సన్నదం చేయడానికి ఏర్పాటు కాబడిన "తెలంగాణ అమరుల ఆశయ సాధన" టాస్– జేఏసీ కరీంనగర్ లోని పద్మనాయక కళ్యాణ మండపం లో ఈ నెల 10 వ తేది , గురువారం ఉదయం 10:30 గం.లకు ఏర్పాటు చేయబడిన సదస్సు లో మీరు మీ అనుచర, మిత్ర బృందాలతో పాల్గొని ఈ చివరి దశ ఉద్యమానికి చేయూత నీయవలసినదిగా కోరుతున్నాం.స్థలం: పద్మనాయక కళ్యాణ మండపం, కరీంనగర్. సమయం: 10 వ తేది, గురువారం, ఉదయం:- 10:30 గంలకు. కటకం మృత్యుంజయం, మాజీ ఎమ్మెల్యే, అడ్వకేట్, చైర్మన్ టాస్ %--% జేఏసీ

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు ఇద్దరి పరిస్థితి విషమం



**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే నిజామాబాదు-1 డిపోకు చెందిన (టిఎస్-16జెడ్-0230) ఆర్టీసీ బస్సు వరంగల్ వైపు వెళుతుంది. అయితే (టిఎస్-21ఏ-0126) అనే నెంబర్ గల ద్విచక్ర వాహనం పై వెంకటాపూర్ గ్రామానికి చెందిన సోమిశెట్టి వెంకటి, సోమిశెట్టి వెంకటేష్ వీరిద్దరూ జగిత్యాల నుండి వెంకటాపూర్ వెళుతున్న క్రమంలో వెంకటాపూర్ క్రాస్ రోడ్డు దాటు తున్నప్పుడు జగిత్యాల వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఢీ కొట్టిన బస్సు అదుపు తప్పి రహదారి ప్రక్కనే ఉన్న గుంతలోకి దూసుకెళ్ళింది ఇది గమనించిన స్థానికులు బస్సు అత్యవసర ద్వారం నుండి ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. దీనితో పెను ప్రమాదం తప్పినట్లయింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు. బస్సు లో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయలవ్వడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## ప్రజా గాయకుడు యుద్ధ నౌక 'గద్దర్' కు కొవ్వొత్తులతో నివాళులర్పించిన సూరారం గ్రామ ప్రజలు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలు ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు యుద్ధ నౌక గద్దర్ కి నివాళులర్పించడం జరిగింది. వారి మరణం తీరని లోటు అని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్ర సాంబమూర్తి, ప్రహ్లాద రావు, వేముల సమ్మయ్య, మరియు అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ సూరారం గౌరవ అధ్యక్షులు మేకల సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుపాక సంపత్, ఉపాధ్యక్షులు మేకల కొమురయ్య, మరియు మేకల బాబు, మారుపాక రవీందర్, ఇసంపల్లి స్వామి, మొలుగురి రమేష్, బుగ్గ మంకయ్య, జేమ్స్, మేకల రవీందర్, కుమారస్వామి, వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల రూరల్ మండల అనంతారం గ్రామానికి చెందిన ఎస్. తిరుపతి కి సీఎం సహాయ నిది ద్వారా మంజూరైన 15 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. పాల్గొన్న ఉప సర్పంచ్ మహేష్**

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహార వితరణ




**జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా 320 ఎఫ్ సంస్థ గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు ఆధ్వర్యలో మంగళవారం మాతా శిశు సంరక్షణ హాస్పిటల్‌లో అందిస్తున్న నిత్య ఉచిత అల్పాహార వితరణ 39వ రోజుకు చేరింది. ఈనాటి దాతలు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్ జనగామ సభ్యులు శ్రీమతి చిర్రా ఇందిరా ఉపేందర్ రెడ్డి, నాన్ లయన్ పసునూరి కేశవ రెడ్డి మనువరాలు పసునూరి వేణుగోపాల్ కుమార్తె బేబీ రితికా రెడ్డి హైదరాబాద్ వాస్తవ్యులు ధనపాల్ రాజేష్ పుట్టిన రోజుల సందర్భంగా అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ జైన రమేష్ మాట్లాడుతూ ఇతర క్లబ్ సభ్యులు ఎవరైనా పుట్టిన రోజులు,వివాహ వేడుకలు, జ్ఞాపకార్థాలాంటి కార్యక్రమాలు ఒక వేదికగా జరుపుకొని ఇలాంటి వితరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశు రాములు, పూర్వ రీజియన్ ఛైర్మన్ సి. ఉపేందర్ రెడ్డి, కో ఆర్డినేటర్ జోన్ చైర్మన్ జైన రమేష్ , లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్ కోశాధికారి వడిచర్ల ప్రవీణ్, పులగం సురేష్. పబ్బా చంద్ర శేఖర్, కుమార్ తేజావత్, కాశీ కుకట్ల ప్రవీణ్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య, రవి నాయక్ అధ్యక్షులు జితేందర్, నల్ల యాదగిరి, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ సాయి, అధ్యక్షులు అంబటి రాజయ్ పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం





**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

కోరుట్ల కోటి నవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ వారి అధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కోరుట్ల లోని వాసవి కళ్యాణ భవనంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి శిబిరంలో సుమారు 70 మంది కంటి పరీక్షలు చేసుకోగా అందులో ఆపరేషన్ అవసరమైన వారు 35 మందిని గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆసుపత్రి వారి స్వంత బస్సులో కరీంనగర్ కు తీసుకు వెళ్ళడం జరిగింది. వీరికి అక్కడ ఉచిత కంటి ఆపరేషన్ చేయించి మరల తిరిగి వారి స్వస్థలాలకు చేరవేయడం జరుగుతోందని జోన్ చైర్మన్ అల్లాడి శోభ తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షురాలు వనపర్తి రమ్య,సెక్రెటరీ కుందారపు ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని రాధిక మరియు క్లబ్ సభ్యులు చాప వందన,గుంటుక కవిత,అడేపు కమల, పోల హిమబిందు, జక్కని రజిత, పోలాస గీతా రాణి, రుద్ర సుజాత, గుంటుక వందన మరియు కోరట్ల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్ రావ్, గుంటుక చంద్ర ప్రకాష్, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, పోతని ప్రవీణ్ కుమార్, వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్, కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, గుంటుక మహేష్, కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ గా ఎంపికయిన జగదీష్ అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల రూరల్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

జగిత్యాల రూరల్ మండల తాటిపల్లి గ్రామానికి చెందిన భాదినేని జగదీష్ ఎస్ఐ గా ఎంపిక కాగా జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ ని తాటిపల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి జగిత్యాలలో కలవగా జగదీష్ ను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించారు. వెంట నాయకులు బక్కశెట్టి ఆంజనేయులు, నీరేటి గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

# లక్ష్మీగణేష్ మందిరంలో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

పట్టణంలో శ్రీలక్ష్మి గణేష్ సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో గణేష్ ఆలయం అవరణలో 200 మందికి ప్రతి మంగళవారం చేపట్టే అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ జి రమేష్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఆలయ కార్యవర్గం, కోటగిరి శ్రావణ్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతి రావు, పంజర్ల కిషన్, జలంధర్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న టీటీడీ బోర్డు మెంబర్ అండ్ జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్

# అనుమతి లేని పాఠశాలల, విద్యాధికారుల అవినీతిని అరికట్టాలి

**- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి**




**హనుమకొండ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో ఉన్న విద్యాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, అనుమతి లేని పాఠశాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, వరంగల్ ఆర్జెడి కార్యాలయం ఎదుట భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్జెడి సత్యనారాయణకు అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల వివరాలు, అవినీతికి పాల్పడుతున్న విద్యాధికారులపై విచారణ జరపాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనుమతి లేకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నప్పటికీ ఎలాంటి విచారణ జరపకుండా జిల్లా విద్యాధికారులు యజమానులకు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ రూరల్ మండలంలో ఉన్న ఎస్పిఆర్ స్కూల్ పై ఎలాంటి విచారణ జరపకుండా కాలక్షేపణ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నరని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అనుమతి లేకుండా ఒకే క్యాంపస్ పేరుతో అనేక విద్యాసంస్థలు నడుపుతున్నప్పటికీ జిల్లా విద్యాధికారులు స్కూల్ యజమాన్యాలతో కుమ్మక్కవ్వడం ఏమిటని ప్రశ్నించారు. విద్యా వ్యాపారాన్ని అధికారులు ప్రోత్సహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు అనుమతులు లేకుండా కొన్ని క్యాంపస్ నడుస్తున్నప్పటికీ ఇక్కడి విద్యాధికారులు, స్థానిక మండల విద్యాధికారులు పట్టించుకోక పోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. శ్రీచైతన్య, స్కై స్కూల్, విహాన్, ఐపీఎస్ (డేస్) ఇతర విద్యాసంస్థలకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ విద్యాధికారులు యజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కొంతమంది అధికారులు లంచాలు తీసుకుంటున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అనుమతి లేని పాఠశాలలను ప్రకటించాల్సిన విద్యాధికారులు విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్న కనీసం వాటికి నోటీసులు ఇవ్వకపోవడం అంతర్యం ఏమిటని అధికారులని ప్రశ్నించారు. తక్షణమే ఆర్జెడి స్పందించి కరీంనగర్, వరంగల్ డీఈవోపై, మండల విద్యాధికారుల అవినీతిపై కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేసి యజమాన్యాలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాజేష్ నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాలకూరి హరీష్, నాయకులు యశ్వంత్, రాకేష్, ప్రశాంత్ బన్నీ సంజయ్, సంజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య అవగాహనను పాఠ్యాంశంగా చేర్చాలి

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, బి. వినోద్? కుమార్**




**కరీంనగర్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

విద్యార్థి దశలోనే నేటి యువతకు ఆరోగ్య పరిరక్షణ సూత్రాలను, ఆనందమయ జీవితానికి కావలసిన లక్షణాలను, ప్రాణాపాయ దశలో ఉన్న రోగులకు సిపిఆర్ లాంటి ప్రథమ చికిత్స పద్ధతులను పాఠ్యాంశంగా తీసుకొని నేర్పించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర ప్రణాళికల సంఘం ఉపాధ్యక్షులు లయన్ బోయినపల్లి వినోద్? కుమార్ అన్నారు. మంగళవారం కరీంనగర్ లో రెనీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా రెనీ ఆసుపత్రి సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన సిపిఆర్ లేదా గుండె ఊపిరితిత్తుల పునరుజ్జీవన శిక్షణాశిబిరాన్ని ప్రారంభించి వినోద్ కుమార్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రథమ చికిత్స విధానాన్ని అందరు తెలుసుకొని ఉండాలని, ముఖ్యంగా కళాశాలల యువతకు ఈ శిక్షణను తప్పనిసరిగా ఇవ్వాలని, ఈ సత్కార్యాన్ని శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి ప్రారంభిద్దామని అన్నారు. గత ఆరు దశాబ్దాలుగా నేత్ర చికిత్సను పేదలకు చేరువ చేసిన పేరు లయన్స్ సంస్థకు ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబ్బులో సభ్యత్వం తీసుకున్న లయన్ వినోద్? కుమార్‌కు లయన్ పిన్నును ప్రదానం చేసి సంస్థలోకి ఆహ్వానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రెండవ ఉప గవర్నర్ లయన్ లింగరాజు కోదండరామ్ మాట్లాడుతూ సిపిఆర్ శిక్షణ లేత వయస్సు యువతకు ఇవ్వడం వల్ల మేలు ఎక్కువగా కలుగుతుందని, లయన్స్ సంస్థ ద్వారా అవసరార్థులకు ఉచిత సేవలను నిరంతరం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమ చైర్మన్ లయన్ డా: బంగారి స్వామి




మాట్లాడుతూ సిపిఆర్ శిక్షణను సెలబస్‌లో చేర్చడం వల్ల అనేక ప్రాణాలు నిలబడతాయని అభ్యర్థించారు. కమ రెనీ ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచిత ఆపరేషన్లు, చమకైన మల్టీస్పెషాలిటీ వైద్య సేవలను నైపుణ్యం కలిగిన వైద్యుల సహకారంతో అందిస్తున్నామని అన్నారు. లయన్స్ క్వబ్బు సభ్యులకు ఉచిత ఓపి సేవలు, ప్రత్యేక వైద్య సహకారం అందిస్తామని వివరించారు. సభాధ్యక్షత వహించిన లయన్ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికీ సిపీఆర్ శిక్షణను ఇవ్వడానికి తమ క్లబ్ ముందుంటుందనా హామీ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డా. దీక్షిత్ నేతృత్వంలో సిపిఆర్ శిక్షణను వివరించి, ప్రదర్శించి, ప్రతి ఒక్క లయన్ సభ్యుడు, విద్యార్థినీవిద్యార్థులచేత చేసింది తగు సూచనలు చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా లయన్ కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి వ్యవహరించగా, డా. రజనీ ప్రియదర్శిని, ఉపాధ్యక్షులు లయన్ మేకల అరవింద్? బాబు, డిసిఎస్ లయన్ రమణారెడ్డి, ఆర్‌సిలు లయన్ జి. లక్ష్మయ్య, లయన్ పెద్ది విద్యాసాగర్, లయన్ గట్టు రాజయ్య, జెడ్‌సిలు లయన్ సంపత్ కుమారీ, లయన్ సీతారాం రెడ్డి, శాతవాహన క్లబ్ కార్యదర్శి లయన్ డా. ఏ. లక్ష్మారెడ్డి, కోశాధికారి లయన్ కోట సత్యం, వివిధ లయన్స్ క్లబ్బుల నాయకులు, లియో సభ్యులు పాల్గొని సిపీఆర్ శిక్షణ పొంది ధ్రువపత్రాలు స్వీకరించారు.

# హసన్ పర్తి లో అనుమతి లేకుండా నడిపిస్తున్న ఇండియన్ హై స్కూల్ వెంటనే సీజ్ చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ డిమాండ్**



**హసన్ పర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలో ఇండియన్ హై స్కూల్ (డేస్) పాఠశాలకు నర్సరీ నుండి 5 వరకు ప్రభుత్వ అనుమతి, బిల్డింగ్ ఫైర్ సేఫ్టీ, పర్మిషన్, విద్యార్థుల రవాణాకు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ అన్నారు. నిబంధనల ప్రకారం బస్సువాడాల్సింది ఉండగా తన ఇష్టానుసారం ప్రైవేటు వాహనాలను నడుపుతూ, క్వాలిఫై టీచర్స్ లేకుండా వ్యాపారమే ధ్యేయంగా ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాల నడుపుతున్న కూడా విద్యాధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదో తరగతికి 40 నుండి 50 వేల ఫీజులు వసూలు చేస్తూ, పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పిలిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఇండియన్ పబ్లిక్ స్కూల్ ను సీజ్ చేసి ఆ విద్యార్థులకు మరో పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఈవో ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, రాజు పాల్గొన్నారు.

# ఖిలాషాపూర్ లో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, కర్ర సహాయం





**జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో శాగ ఎర్రోళ్ల రాములు అనారోగ్యంతో మరణించారు. వీరి అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున 2 వేలు ఆర్థిక సహాయాన్ని పౌండేషన్ చైర్మన్ శాగ దేవరాజు అందజేశారు. అలాగే ఇదే గ్రామంలో కాయితాల ముత్తమ్మ అనారోగ్యం మరణించగా అంత్యక్రియలకు తరపున కర్ర సహాయం చేశారు. ఫౌండేషన్ తరుపున 110 వ అంత్యక్రియలకు కర్ర సహాయం చేసినట్లు శాగ దేవరాజ్ తెలిపారు.

# ఇజం యూత్ ఆధ్వర్యంలో 'గద్దర్' కు నివాళి



గొల్లపల్లి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

గొల్లపెల్లి మండలం కేంద్రంలో సోమవారం ప్రజా యుద్ధ నౌక గద్దర్ గా పేరు గాంచిన (గుమ్మడి విఠల్ రావు) అను నాటి సమాజ ప్రజల సేవకై అణగారిన జీవితాల బ్రతుకులకై అంబేద్కర్ భావజాలము డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాసి రచించిన రాజ్యాంగ నిర్మాత ఆయా పెట్టిన భిక్ష అంటూ అయన రాసి రచించిన రిజర్వేషన్ల ప్రక్రియ లో భాగంగా అంటరాని నిర్మూళనకై సమాజ స్థాపన ఏందో ప్రజలకు చాటి చెప్పి పాట రూపంలో తెలంగాణ నవ సమాజ అట్టడుగునా ఉన్నటువంటి దళిత హక్కులకై పోరాట పాటలని, నాటి రోజుల్లో ఆయన పాటలను వినాలంటే చాలా భయం కలిగే అటువంటి రోజులని, మరచిపోలేము. ఆయన ఏది చేసిన వెనకాబడిన వారి కోసమే పోరాటమే భాగంగా ఆలోచన రహిత భావజాలము అని ఆయన మరణం మరువలేని అమరుని స్ఫూర్తి అంటూ గొల్లపెల్లి మండల%శీ% ఇజం యూత్ తరుపున నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కిరణ్, దవుల రాకేష్, గంగాధర మధుసూదన్, తడగొండ విజయ్, మోతే శ్రీకాంత్, సుద్దాల సంజయ్, చెవుల మధ్య బన్నీ, చిర్ర మల్లేష్, సుద్దాల రాజయ్య, తాండ్ర పవన్, తుడుము కార్తీక్, తుడుము వెంకటేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 టూ వీలర్స్ సీజ్




**జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతున్న వారే లక్ష్యంగా 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' పేరుతో జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అర్ధరాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లు, వాహనాలతో జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో రాష్ డ్రైవింగ్, హారన్లు కొడుతూ, ప్రధాన కూడళ్లలో వాహనాలను నిలిపి గుంపులుగా, అనుమానస్పదంగా తిరుగుతున్న 15 మంది యువకుల ను అదుపులోకి తీసుకోని వారి 6 బైక్ లను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ.... యువత చట్టవ్యతిరేకమైన పనుల్లో పాల్గొంటే వారి యొక్క మంచి భవిష్యత్ ను కోల్పోతారు అని తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, అసాంఘిక కార్యకలాపాలను నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ నైట్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అర్ధరాత్రిలో అనవసరంగా రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది గురి చేస్తే కేసు నమోదు చేయడం జరిగిందిని తెలిపారు.

# దేశాన్ని ధ్వంసం చేస్తున్న నెగటివ్ థింకర్స్..!

ఆయుధం చేసే శబ్దం కన్నా, అక్షరం పేల్చే శబ్దమే ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించగలదు. నాటికీ, నేటికీ ఏనాటికైనా అభ్యుదయం లేని అక్షరం, కలం పోరు చేయని కవి రాజ్యానికి బానిసలే! ప్రతి రోజు ప్రతి ఒక్కరి మెదడులో రెండు ఆలోచనలు పోట్లాడుతుంటాయి. ఒకటి పాజిటివ్ థింకింగ్, రెండు నెగటివ్ థింకింగ్. వాటిలో ఏది గెలుస్తుందో మీకు మీరే తేల్చుకోవచ్చు. మీరు దేనికి బలమైన ఊతమిచ్చి బలిష్టంగా ఉంచుకుంటారో అదే గెలుస్తుంది! అయితే, ప్రస్థుతం దేశం నెగటివ్ థింకర్స్‌తో విచ్చలవిడిగా పేట్రేగిపోతోంది. దానికి విరుగుడు పాజిటివ్ థాట్‌ను – పాజిటివ్ థింకర్స్‌ను బలిష్టంగా తయారు చేసుకోవడమే! మరో మార్గం లేదు. అబద్ధాలతో అధికారంలో కొనసాగాలనుకునే వారి ఆట కట్టించాలను కుంటే అది కేవలం ప్రజలకే సాధ్యం! వివేకవంతులైన ప్రజలే దేశాన్ని ముందుకు తీసుకుపోగలరు.

ప్రపంచ జ్ఞానమంతా భారతీయులదే అని చెప్పుకోకపోతే ఏమిటి నష్టం? అన్నీ మా వేదాల్లో ఉన్నాయని అనకపోతే ఎవరైనా ఏమైనా అంటారా? ఏమీ అనరంటే అనరు – పైగా ప్రపంచ దేశాలలో గౌరవం పెరుగుతుంది. అబద్ధాలతో ఎవరూ గౌరవ మర్యాదలు పొందలేరు. గత వందేండ్లలో భారతీయులు కనిపెట్టిన కొత్త వస్తువులెన్ని? వాటిమీద వచ్చిన పేటెంట్లు ఎన్ని? నోబెల్ సాధించిన భారతీయులెందరు? స్వదేశీ ఫార్ములాలతో తయారైన వస్తువుల్ని మనం నిత్యజీవితంలో ఎన్ని వాడుతున్నాం? ఆ లెక్కలన్నీ తీసిన తర్వాతే నోర్లు విప్పండి. అప్పటిదాకా అవాకులూ చవాకులూ మాట్లాడకుండా నోటికి విశ్రాంతినివ్వండి. సత్యాన్ని ఆవిష్కరించే క్రమంలో దానికి మద్దతు తెలిపేవారికన్నా, వ్యతిరేకించేవారే ఎక్కువగా ఉంటారు. కారణం ఏమిటంటే మన సంస్కృతుల పునాదులన్నీ సత్యం మీద ఆధారపడి లేవు. స్వర్గం, నరకం, పునర్జన్మ, దేవుడు, దయ్యం వంటి కల్పిత విశ్వాసాల మీద నిర్మించబడ్డాయి కాబట్టి! నెగటివ్ థింకర్స్ – వాదనలు ఎలా ఉంటాయో చూద్దాం. దేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)ని ఎవరు ప్రారంభించారు? భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. ఎప్పుడూ? 1956లో – ఆ ప్రారంభానికి పెట్టిన పెట్టుబడి ఎంత? ఐదుకోట్లు! ఇప్పుడు దాని విలువ 31లక్షల కోట్లు! గత సంవత్సరం (2021) ఎల్ఐసీ తన లాభంలో ప్రభుత్వానికి ఇచ్చిన వాటా 2611కోట్లు! మరి ఇంతటి గొప్ప సంస్థని, లాభాలు తెచ్చే సంస్థని అమ్మకానికి పెట్టిందెవరూ? మహారాజశ్రీశ్రీ చౌకీదార్ మోడీ సర్కార్! ఈ విషయాలన్నీ అలా ఉంచి, ఇంతకీ దేశాన్ని నాశనం చేసిందెవరో చెప్పండి! నెహ్రూ! నెహ్రూ!! నెహ్రూ!!! ఇదీ ప్రస్థుత నెగటివ్ థింకర్స్ వాదన! జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉచ్ఛరించడానికి కూడా అర్హతలేని వారు... ఆయన వల్లే దేశం ఎన్నో అనర్థాలకు గురైందని మాట్లాడుతున్నారు. దేశం నెగటివ్ థింకర్స్ చేతిలో చిక్కి విలవిలాడుతోంది. ఇక్కడ ఒకే ఒక్కడైన సావర్కర్ గురించి కూడా చెప్పుకోవాలి. ఎందుకంటే ప్రస్థుత ఈ దేశభక్తులకు ఆదర్శప్రాయుడు ఆయనే కాబట్టి!

బీజేపీ వారికి సావర్కర్ ఎందుకు మహనీయుడయ్యాడు. అంటే ఆయన్ని నాటి బ్రిటిష్ ప్రభుత్వం నెంబర్‌వన్ దేశద్రోహిగా ప్రకటించింది కాబట్టి! ఒక బ్రిటిష్ అధికారి హత్యకోసం తన సహచరుడికి తుపాకి ఇచ్చినందుకు లండన్‌లో వినాయక్ సావర్కర్‌ను అరెస్ట్ చేసి, ఇండియాకు తీసుకుని వస్తూ ఉంటే, ఆయన ఫ్రాన్స్ తీరం వద్ద తప్పించుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఇండియాలో విచారణ తర్వాత జీవిత ఖైదు విధించబడి అండమాన్‌లోని సెల్యులార్ జైలుకు పంపబడ్డాడు (1911). అక్కడ ఒక ఏడాది గడిపేసరికి జవసత్వాలు ఉడిగి, బ్రిటిష్ అధికారులకు క్షమాపత్రం సమర్పించాడు. తన తప్పును ఒప్పుకుంటూ, ఇక ముందు బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడిగా ఉంటానని, తనను దయతో విడుదల చేస్తే – భారతీయ యువతీయువకుల్ని భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా అడ్డుకుంటాననీ... వారిని తనలాగే బ్రిటిష్ భక్తులుగా మార్చుతాననీ విన్నవించుకున్నాడు. చివరకు రెండేండ్ల తర్వాత విడుదలై పూనె చేరుకున్నాడు. ఐదేండ్లపాటు ఏ రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనకుండా, కేవలం బ్రిటిష్ అధికారికి వార్తలు మోస్తుండేవాడు. 1860–1940 వరకు ఎనభైవేల మంది స్వాతంత్ర్య పోరాట వీరులు అండమాన్ కాలాపాని సెల్యులార్ జైలుకి పంపబడ్డారు. అక్కడ వేలమందిని కాల్చి, ఉరివేసి, చిత్రహింసలు పెట్టి చంపేశారు. మరికొందరు అనారోగ్యంతో మరణించారు. కానీ, వీరందరిలో ఒకే ఒక్క 'మహాపురుషుడు' బ్రిటిషు వారి కాళ్ళు మొక్కి, క్షమాపణలు అడుక్కుని, ఆ జైలు నుంచి బయటపడ్డాడు. ఆ ఘనుడే 'వీర్' సావర్కర్! ఆయన అనుచరులే ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నా మనుకుని, అధోగతిపాలు చేస్తున్నవారు. వీరు చేస్తున్న దుష్ప్రచారాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది!

ప్రస్థుత దేశభక్తి పరిపాలకులు చేసే అబద్ధపు ప్రచారాలు ఎలా ఉంటున్నాయో ఉదాహరణకు కొన్ని చూద్దాం!... "ఆక్సీజన్ అనే పదం నిజానికి ఆక్స్ (ఉశ) అనే ఇంగ్లీషు పదం నుండి వచ్చింది. ఉశ ంజుచీజూ%రూ%ణుఱ అని మనం అంటుంటే – పాశ్చాత్యులు దాన్నే ఉశ్ంజుచీ అని ముద్దుగా పిలుస్తున్నారు. అసలైతే వారి కన్నా ముందుగా మనమే ఉశ నుండి ఉశ్ంజుచీ వచ్చిందని కనిపెట్టాం!" అని అన్నాడో కాషా యీయుడు. ఇందుకు విరుద్ధమైన భావజాలం గల యువకులు కొందరు, ప్రధాని మోడి పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.. "అబద్దానికి వయసు ఉండదని ఎవరన్నారూ? చూడండి. ఈ రోజు దానికి 71ఏండ్లు" అని! పైగా ఆ రోజును 'రాష్ట్రీయ నిరుద్యోగ దినం'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో పతంజలి ఉత్పత్తుల్ని నిషేధిస్తే, ఈ దేశంలో మాత్రం ప్రస్థుత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. స్వయాన ఆ రామ్‌దేవ్ బాబానే ఏమని ప్రకటించాడో చూడండి.. "భారత్ మాతాకి జై – అని అనం – అని కొందరు ప్రముఖులు చెపుతున్నారు. ఈ దేశానికి చట్టాలు, రాజ్యాంగం ఉన్నాయని, వాటిమీద గౌరవంతో ఊరుకుంటున్నాం... లేదంటే... ఆ నినాదం చేయని వాళ్ళని ఎవరినీ వదిలిపెట్టే వాళ్ళం కాదు. ఈ పాటికి లక్షల తలలు నరికేసేవాళ్ళం!!" అని పతంజలి రామ్‌దేవ్ బహిరంగంగానే ప్రకటిస్తే అధికారంలో ఉన్నవాళ్ళు ఏం చేస్తున్నట్టూ? అదే మాట వేరే వాళ్ళంటే ఈ పాటికి వారి మీద ఈడి సోదాలు జరిగేవి. లేదా జైల్లో పెట్టేవారు. కానీ, అలాంటిదేం జరగలేదంటే... అది ప్రభుత్వ పెద్దల 'మన్ కి బాతే..'నేమో? 5 ఏప్రిల్ 2022న జగ్జీవన్‌రామ్ జయంతికి ప్రధాని మోడీ నివాళులు అర్పించిన ఫొటో సామాజిక మాధ్యమాల్లో తెగ తిరిగింది. అందులో ఆశ్చర్యమేముంది? అని ఆశ్చర్యపోవద్దు... ఎందుకంటే ఆ ఫొటోలో 24 ఆగస్టు 2019న మరణించిన మాజీ కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ కూడా ఉన్నారు. అందుకే జనం 'ఇంత ఫేకా?' అని హాశ్చర్యపోయారు. ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు మైనర్ బాలకులు పాకిస్థానీ పాటలు విన్నందుకు అరెస్టు చేశారు. దేశ ప్రధాని మాత్రం పాకిస్థాన్ వెళ్ళి అక్కడ బిర్యానీ తినిరావచ్చు. అది యాంటీ నేషనల్ కాదు. అది కూడా దేశభక్తే! ఏడు కోట్ల జనాభా గల ఫ్రాన్స్ – రాఫెల్ లాంటి యుద్ధ విమానాల్ని తయారుచేసి, ఇతర దేశాలకు ఎగుమతి చేసుకుంటూ ఉంటే–నూటా ముప్పయి అయిదు కోట్ల జనాభా గల మన దేశంలో మాత్రం, నేటికీ మసీదుల పునాదుల కింద మట్టిలో దూరి, అందులో శివలింగాలు, విగ్రహాలు ఉన్నాయోమోనని తవ్వకాలు ప్రారంభించారు. వారెవా! న్యూ ఇండియా అంటే ఇదేనన్న మాట? హిందువుల జీవన విధానంలో "ఆహారమే ఔషధం!" అని పెరుగు గురించి విరివిగా ప్రచారం జరుగుతూ ఉంది. ఒక అభిమాని పంపిన పోస్టర్‌లో విషయం ఇలా ఉంది... "మెదడులో ట్రిప్టోఫాన్ అనే రసాయనాన్ని విడుదల చేయగల ఏకైక ఆహారం భారతీయుల పెరుగన్నం! ట్రిప్టోఫాన్ – అనే పదం సంస్కృత పదం 'తృప్తి' నుండి వచ్చింది. పాశ్చాత్యులు పెరుగులో చక్కెర కలిపి 'యోగర్ట్'గా తీసుకుంటారు. ఇది నాడీ కార్యకలాపాల సమతుల్యతను దెబ్బతీస్తుంది. హైపర్ ఏక్టివిటీని ప్రేరేపిస్తుంది" – అని ఉన్న పోస్టర్‌పైన ఆరెస్సెస్ జెండా, కింద జైశ్రీరాం నినాదం, ధర్మధ్వజం – శీర్షికతో వచ్చిదంటే, అది అబద్దాల ప్రచార కేంద్రం నుండి వచ్చిందని అర్థమవుతూ ఉంది కదా? సరే, ఏదో ఒక విషయం వండి వార్చారుగానీ, ఆ అర్ధజ్ఞాన ప్రవీణులకు అర్థంకాని విషయాలు అందులో ఇంకా ఉన్నాయి. పెరుగు, చక్కెరలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యానికి మంచిదని మన ఆయుర్వేద నిపుణులు చెపుతున్నారు. ఆయుర్వేదం మన దేశానిది. ఆ వైద్య విధానం ఏం చెపుతుందో కూడా తెలుసుకోవాలి కదా? చాలామంది ఉదయాన్నే పెరుగు పంచదార కలిపితింటారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## ఏకాగ్రత




బాలయ్య ఊరగాయలు వ్యాపారం చేసేవాడు.అతనికి శర్వాణి కూతురు, సుజయ్ కొడుకు.శర్వాణి ఇంజనీరింగ్ చదువుతోంది. చదువులో ముందంజ లో ఉంటుంది. సుజయ్ చురుకైన పిల్లాడు. ప్రయివేట్ పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువు తున్నాడు. కాని చదువులో వెనుక బడి పోయాడు. సుజయ్ చదువులో వెనుక పడడటంతో తండ్రి బాలయ్య మదన పడి పోయేవాడు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడుతో చాలా సార్లు మాట్లాడాడు, సుజయ్ పై శ్రద్ధ చూపమని. ప్రతిరోజు క్రమం తప్పకుండా సుజయ్ పాఠశాలకువెళ్ళేవాడు. అయినా ఎందుకో చదువు పై ఏకాగ్రత పెట్టేవాడు కాదు.

కొన్నిరోజులు బాలు సుజయ్ మానసిక పరిస్థితిని గమనించి ఓ నిర్ణయానికి వచ్చాడు. తను చదివే ప్రయివే ట్ పాఠశాల ఇరుకు గదుల్లో కిక్కిరిసి ఉండటం,ఆడుకోడానికి విశాలమైన ఆటస్థలం లేకపోవడం,పాఠశాల పనిగంటలు మొత్తం చదువు పేరుతో మానసికంగా యంత్రంలా తయారై శారీరక వ్యాయామం లేకపోవడం అని గ్రహించి ప్రభుత్వ పాఠశాలల్లో సుజయ్ ని చేర్పించాడు. అక్కడ విశాలమైన తరగతి గదులు, ఆడుకోవడానికి ఆటస్థలం,వ్యక్తిగత శ్రద్ధ చూపే ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆరు నెలల్లో సుజయ్ లో మార్పు వచ్చింది.

పాటలతో చదువుతూ ఉల్లాసంగా తన చదువును కొనసాగించి, మంచి మార్కులు తెచ్చుకోవడం ప్రారంభించాడు. పదవ తరగతిలో పాఠశాలకు ప్రథమ స్థాయిలో నిలిచి,ఆటల పోటీల్లో అనేక పతకాలు సాధించాడు.పిల్లలని నిత్యం చదువు పేరుతో బంధించి మానసిక ఉల్లాసాన్ని సృజనాత్మకతను ఇవ్వకపోతే దేనిపైనా ఏకాగ్రత ను ఉంచలేరని బాలయ్య గ్రహించాడు.సుజయ్ చదువుపై ఏకాగ్రత పెట్టి గాడిలో పడినందుకు తండ్రి బాలయ్య ఊపిరి పీల్చుకున్నాడు.

కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

## ఈ పండుని తినడం వలన సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ

ప్రకృతి, మనిషికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. అందుకనే ఏ సీజన్ లో దొరికే పండ్లను ఆ సీజన్ లో తినడం వలన.. సహజ సిద్ధమైన ఔషదాలుగా పనిచేసి..శరీరకానికి తగిన రక్షణ ఇస్తాయి. వర్షాకాలంలో దొరికే పండ్లలో ఒకటి అల్ బుకరా. ఎర్రగా.. అందంగా కనిపిస్తూ.. చూడగానే తినాలనించేలా ఉండే ఈ పండ్లు తియ్యని, పుల్లని రుచిని కలిగి ఉంటాయి. మే నుండి అక్టోబరు మధ్య మార్కెట్‌లో కనిపించినా.. ఎక్కువగా జూలై నుంచి ఆగస్ట్ మధ్యలో ఎక్కువగా లభిస్తాయి. వర్షాకాలంలో దొరికే వీటిని తినడం వలన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. ముఖ్యంగా మన శరీరంలో ఉండే విషతుల్యాలను బయటకు పంపించడంలో అల్ బుకరా మంచి సహాయకారి. ఈరోజు అల్ బుకరా పండ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. సీజనల్ పండు అల్ బుకారా పోషకాల గని. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, విటమిన్ డిలతో పాటు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి.

1. మలబద్ధకం నుంచి ఉపశమనం: ఈ అల్ బుకారా పండ్లలో పుష్కలంగా ఫైబర్ ఉన్నందున మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడతాయి.

2. యాంటీఆక్సిడెంట్లు: అల్ బుకారాలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు వీటిల్లో పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. 3. బ్లడ్ షుగర్ తగ్గిస్తుంది: వీటిల్లో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉన్నప్పటికీ.. అల్ బుకారా పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే అడిపోనెక్టిన్ అనే హార్మోన్ ఉన్నందున ఇది జరుగుతుంది. చక్కెరను గ్రహించే ఫైబర్ కూడా కలిగి ఉన్నాయి. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను

తగ్గించడంలో సహాయపడతాయి. ఈ విధంగా ఈ పండులు టైప్ డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. 4. ఎముకల ఆరోగ్యం: నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ పండ్లు బోలు ఎముకల వ్యాధి , ఆస్టియోపెనియా ప్రమాదాన్ని తగ్గించగలవు. వీటిలో విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ కూడా ఉన్నాయి. ఇవి ఎముకల రక్షణ ప్రభావాలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి.

### ప్రత్యేక చట్టాలకు నోచుకోని

# ఆదివాసీలు

## ఆగస్టు 9...అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం




రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

1982, ఆగస్టు 9న జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది. మేధావుల వర్కింగ్ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించింది.

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ప్రకటించింది. 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది.

ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు అంతరించి పోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్యరాజ్య సమితి చర్యలు చేపట్టింది. 1997లో గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులను కల్పిస్తూ, ప్రపంచ దేశాల ప్రతినిధులను తీర్మానానికి ఆహ్వానించింది. 143 ఐరాస సభ్యదేశాలు ఓటింగ్‌లో పాల్గొనగా 125 దేశాల ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు.

14 మంది తటస్థ వైఖరి తెలపగా, కేవలం నలుగురు వ్యతిరేకించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఈ సనాతన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నది. అందుకు ప్రతి దేశం కొత్త చట్టాలు రూపొందించడం, వాటిని అమలు చేయడం,

తద్వారా జీవించే హక్కుతో సహా ఆధునిక మానవునికి గల అన్ని హక్కులూ వారికి ఇవ్వవలసి ఉన్నది' అని 1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 49/214 తీర్మానంలో పేర్కొన్నది. అప్పటి నుంచి గిరిజన హక్కులు, వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు కూడా లేవు.

ప్రపంచంలో సుమారు ఏడు వేల భాషలు ఉంటే అందులో ఆదివాసీ తెగలు మాట్లాడే బాషలే నాలుగు వేలు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. నేడు అత్యధికులు మాట్లాడే, వాడే ఆరు భాషలు గతంలో అంతరించి పోయిన ఆదివాసీ తెగలు వాడినవే.


నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది.

1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది.

గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు.

ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి.

విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## కోరుట్ల కార్గిల్ చౌక్ లో 'లక్ష్మీరాజం' హత్య నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి బంధువుల ధర్నా, రాస్తారోకో ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నం



కోరుట్ల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

కోరుట్ల పట్టణంలోని బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజం ను చంపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని నిందితునికి తగిన శిక్ష వేయాలని జాతీయ రహదారిపై శవంతో సుమారు అరగంట పాటు బైఠాయించిన బంధువులు, ప్రజలు పోలీసులతో దోషులను తక్షణమే పట్టుకుని శిక్షించి తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు నచ్చ చెప్పాలని చూసిన పోలీసులతో వాగ్వివాదానికి దిగిన కుటుంబ సభ్యులు, బంధువులు. ఇంత దారుణమా అందరు చూస్తుండగానే ఒక వ్యక్తిని చంపడం ఏంటని సాగర్ అనే యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేయగా అడ్డుకున్న పోలీసులు. సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై కిరణ్ కుమార్ దోషులను పట్టుకొని చట్ట ప్రకారం శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## మంచి వ్యక్తిత్వంతోనే మనిషికి గుర్తింపు



సికింద్రాబాద్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

మంచి వ్యక్తిత్వం, సేవా గుణం కలిగిన వారికి నలుగురిలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు అంబటి చెన్నయ్య ముదిరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని న్యూ బోయిగూడ లోని ముదిరాజ్ భవన్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు ముదిరాజ్ సంఘ నేతలు చెన్నయ్యను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు నరేశ్, మంద శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, పొట్లకాయల వెంకటేశ్వర్లు, టి. సురేందర్, శ్రీకాంత్, సత్యం, గరిగంటి నరసింహ, వెంకట్రావ్, దేవుడు శ్రీను, పి. నరేశ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం సంకల్ప పథకం అమలు చేస్తున్న గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ



జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖ సహకారంతో ప్రొటెక్టీవిటీ కౌన్సిల్ హైదరాబాద్ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ స్వయం ఉపాధి పైన అవగాహన సదస్సును కెమిస్ట్రీ భవన్ జనగామ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మాధవి జిల్లా ఉపాది ఆఫీసర్ , ఎంసిఎన్ఎఫ్ సత్య వేద పాల్గొన్నారు. నైపుణ్య శిక్షణ స్వయం ఉపాధి వేతన ఉపాధి పైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉపాధి శిక్షణ ట్రైనింగ్ ఇచ్చి నిరుద్యోగ మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మెర్యాక్స్ హెూప్,డైరెక్టర్ దీప్తి రమేష్, ఆలేటి కల్పలత, మహిళలు పాల్గొన్నారు.

## 4 వేల లంచం తీసుకుంటూ ఎసీబీకి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు



రాయికల్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

రాయికల్‌లో ఉపాధి కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీ అధికారులకు చిక్కారు. కోల శంకర్ అనే రైతుకు పశువుల పాకను నిర్మించుకున్న 45 వేల బిల్లు రావాల్సి ఉంది. బిల్లు కోసం కాల్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోవటంతో లంచం ఆశ చూపిన రైతు శంకరయ్య ఏబీసీ అధికారులను ఆశ్రయించాడు. కార్యాలయంలో పని చేసే మిట్టపల్లి దీపిక, నగవత్ విజేష్ నాలుగు వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెడుతామని ఏసీబీ డీఎస్పీ వీవీ రమణ తెలిపారు.

# సార్వత్రిక విద్య ఓపెన్ స్కూల్ ఎంతో సులభమైనది డ్రాపౌట్స్‌కు వరం లాంటిది

### - ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్, మురాల శంకర్ రావు



భీమదేవరపల్లి ఆగస్టు 08 (ప్రజామంటలు)

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై మంగళవారం ముల్కనూర్ స్వామి రామానంద తీర్థ కో-ఆపరేటివ్ జూనియర్ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరం నకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అధ్యయన కేంద్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి సమక్షంలో ప్రారంభించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ%. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే దృక్పథంతో మధ్యలో చదువు మానివేసిన వారికి, విద్యార్హతలు పెంపోదించు కొనుటకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖాముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కో ఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు ఆగస్టు 31 చివరి తేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు అన్నారెడ్డి, హరికృష్ణ, రాంబాబు, శ్రీనివాస్, సుమన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న జనగామలో కార్మిక చట్టాల రక్షణకై బిజెపి హటావో

జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

కార్మిక చట్టాల రక్షణకై బిజెపి హటావో లో భాగంగా ఈనెల 10న తేదీన జనగామలో కార్మికుల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసు అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ఎఐటియుసి జనగామ జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు కేమిడి మల్లయ్య అధ్యక్షత వహించగ ఆకుల శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ.... ఏఐటిసి రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు బిజెపి హటావో దేశ్ కి బచావో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూలంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మందబలంతో బరితెగించి ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక పరిపాలన చేస్తూ నిత్యవసర వస్తువులు, పెట్రోల్, గ్యాస్,వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. కార్మిక వ్యతిరేకి మోడీని గద్దె దింపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జనగామ జిల్లా మండల కేంద్రాల్లో హమాలి భవన లారీ డ్రైవర్లు, బీడీ కార్మికులు, ఏఎన్ఎంలు, వివిధ రంగాల కార్మికులు ధర్నాల్లో పాల్గొనాలని ఆకుల శ్రీనివాస్ కోరారు. అనంతరం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చామకూర యాకూబ్, లింగాల రాములు, మోటే శ్రీశైలం, కొలెపాక శీను, రావుల సదానందం, మరికుక్కల సాయిలు, ముల్కల లక్ష్మయ్య, గూడెల్లి రాజు, ఉపేందర్, గోల్కొండ నాగరాజు, దయా నగేష్, జాయ యాదగిరి పాల్గొన్నారు.

## ఎం.ఎస్.పి జగిత్యాల డివిజన్ ఇంఛార్జిగా సతీష్ మాదిగ



జగిత్యాల ఆగస్టు 08 (ప్రజామంటలు)

మహాజన సోషలిస్టు పార్టీ జగిత్యాల డివిజన్ ఇంచార్జ్ గా నక్క సతీష్ మాదిగ నియమితులయ్యారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టగా ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం మంగళవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నియామక పత్రం అందజేశారు. ఎంఎస్పీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడమే లక్ష్యంగా నక్క సతీష్ మాదిగ నియమకమని దూమాల గంగారాం పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం, కో కన్వీనర్ బెజ్జంకి సతీష్ మాదిగ తోపాటు పలువురికి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, నాయకులు బొల్లే అనీల్ మాదిగ, బాలే అంజన్న, గడప శివ, లింగారెడ్డి ఉన్నారు.

## సామాన్యుడి గుండెల్లో శాశ్వతంగా 'గద్దర్ పాట'



సికింద్రాబాద్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

బడుగు బలహీన, పీడీత ప్రజల సంక్షేమం, వారి బాగోగుల కోసం నిత్యం పరితపిస్తూ, తన పాటల రూపంలో అందరిని ఉత్తేజపరిచిన ప్రజాకవి గద్దర్ భౌతికంగా మన మద్య లేకపోయినా, గద్దర్ పాటలు మాత్రం సగటు మనిషి గుండెల్లో శాశ్వతంగా ఉంటాయని భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర నాయకుడు మర్రి పురూరవరెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... గద్దర్ లేని తెలంగాణ ఉద్యమాన్ని ఊహించుకోలేమన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాటలు ప్రజలందరిని ఒక తాటిపైకి తెచ్చాయన్నారు. తార్నాక లోని తమ తండ్రి మర్రి శశిధర్ రెడ్డిని కలవడానికి వచ్చిన గద్దర్ను చిన్నప్పుడు చూశానని, తర్వాత పలుమార్లు ఆయన్ని స్వయంగా కలిశానని గుర్తు చేసుకున్నారు. ఆయన మాటల్లోని ధైర్యం, నిజాయితీ, ఆత్మ విశ్వాసం, పరుల కోసం పడే తపన తనకు ఎంతో నచ్చాయన్నారు. ఈ సందర్బంగా మర్రి పురూరవరెడ్డి దివంగత గద్దర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు.ఆయన గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కొండగట్టులో ఔట్సోర్సింగ్ నియామకాలు స్థానికులకే కేటాయించాలని నిరసన



మల్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గుట్టపైన గల ప్రధాన కార్యాలయం ముందు బిజెపి మండల ప్రెసిడెంట్ శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు స్థానికులు ఈమధ్య జరిగిన తాత్కాలిక నియమాకాల కోసం పాలకవర్గానికి తెలియకుండానే అవుట్సోర్సింగ్ నియామకాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని కొత్తగా నియామకాలు చేపట్టిన వారికి 18 వేల రూపాయల వేతనంతో నియామకాలు చేపట్టారని గత కొన్ని సంవత్సరాలుగా ముత్యంపేట గ్రామానికి చెందిన గ్రామస్తులు కొండగట్టు గుట్టపై పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు వారికి 5000 వేతనం ఇచ్చి స్థానికేతరులకు ఔట్సోర్సింగ్ ద్వారా 18 వేల రూపాయల వేతనం ఇవ్వడం బాధాకరంగా ఉందని తాత్కాలిక నియమాకాలు స్థానికేతరులకు రద్దుచేసి స్థానికులకు మాత్రమే అవకాశం కల్పించాలని కోరుతూ ఈవో కార్యాలయం ముందు నిరసన చేపట్టి ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.


## గద్దరన్నా లాల్ సలామ్ పాట



ప్రజాయుద్ధనౌక గద్దరన్న లాల్ సలాం
ప్రజానాట్యమండలి పలికింది లాల్
సలాం
దొరతనం మీద నీ తిరుగుబాటు
ప్రకటించి
దోపిడి కోటలగూల్చే గానం నువు
రవళించి
అవార్డులు రివార్డులు ప్రజాపాట
కాబోదని
ప్రజాయుద్ధనౌక ప్రజల- బిరుదు
అందుకున్నావు %శ్రీశ్రీ
%పొడుస్తున్న పొద్దుమీద పొద్దుపొడుపు గీతమై
అమ్మా.. తెలంగాణమా ఆకలి కేకల పాటై
మా ఆటాపాటల్లో నిన్ను తలుచుకుంటాము
ప్రజారాజ్యమొచ్చె వరకు నీ స్ఫూర్తితో నిలుస్తాం.
%నీ గోశి గొంగడేసి ప్రజా పోరుబాట నడిచి
మోగించిన నీ గజ్జల సవ్వడులం మేమవుతాం
నీ చేతిల కర్రతో సాము చేసే వీరులం
గద్దరన్న ఆశయాల ప్రజా కళాకారులం.
%మరఫిరంగులకు బెదరని నువ్వు నమ్మిన సిద్ధాంతం.
పాలకులే పగబట్టిన చెదరని నీ ధీరత్వం
అడుగడుగునా ఎదిరిస్తూ నిలిపినావు ఆశయం
జోహార్లర్పిస్తున్నాం కళాకారులందరం
లాల్ సలాం లాల్ సలాం గద్దరన్న లాల్ సలాం - 2

**రచన: సాంబరాజు యాదగిరి జనగామ**

## మరణం లేని పాట గద్దరన్న



భావ ప్రకటన నిషిద్ధమైన చోట పీడిత ప్రజల బతుకుల్లో
కమ్మిన చీకట్ల మూలాలను పెకిలించి వెలుగు రేఖలకై
గర్జించిన పాటమ్మ ముద్దుబిడ్డ
ప్రజా యుద్ధనౌక గద్దరన్న.....
విప్లవ ఉద్యమ శకములో
జనించిన ఆ గొంతు సామాన్యుడి చాతి
విశాలమై గుండె నిండా
చైతన్యం నింపి, పిడికిలి బిగించి
రాజ్యం అకృత్యాలను
ప్రశ్నిచిన ఉద్యమ బహూట
ప్రజా యుద్ధనౌక గద్దరన్న.....
వికసించిన అతని మస్తిష్క కాంతి చిమ్మిన వెలుతురులో
పురుడోసుకున్న పాటలతో
పీడిత ప్రజల కంటిపాప విశాలమై
వారి స్వేచ్ఛలో మీ ఉనికి కనిపిస్తూనే ఉంటది
మీ పాట జీవిస్తూనే ఉంటది
ప్రజా యుద్ధనౌక గద్దరన్న.....

**రచన:**
**పెట్లోజు సోమేశ్వరాచారి,**
**అధ్యక్షులు, కవి హృదయం సాహిత్య వేదిక**
**జనగామ.**



ప్రజా గాయకుడు గద్దర్ కు నివాళులు అర్పించిన బీజేపీ నాయకురాలు తుల ఉమ, తుల రాజేందర్

## వసతి గృహాల్లో కనీస వసతులు కరువు : ఏబీవీపీ



సంగారెడ్డి :విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరు చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా సమ్మేళనం సందర్భంగా ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనకు అలుపెరగని ఉద్యమం చేసిన చరిత్ర ఏబీవీపీకి ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు చదువు హామీ నీటి మూటగానే మిగిలిందని ఆరోపిం చారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడు లేరన్నారు. దళితులకు, మహిళలకు, యువతులకు రక్షణ లేదని విమర్శించారు. అంతకుముందు ఓ ఫంక్షన్ హాల్‌లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్వాగత సమితి అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది హరీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, కళింగ కృష్ణకుమార్, జిల్లా వ్యవస్థ ప్రముఖ్ అనిల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజ, ప్రాంత సహ సంఘటన కార్యదర్శి లవన్, ఎస్ఎఫ్‌టీ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ గురుకులాల సాధనకు గజ్వేల్ నుంచే ఉద్యమం: మంద కృష్ణ



గజ్వేల్ అనాథ పిల్లల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి ఆదుకుం టామని హామీనిచ్చి మాట తప్పిన తెలంగాణ ప్రభుత్వంపై సీఎం నియోజకవర్గ గజ్వేల్ నుంచే ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఆయన కార్యకర్తలతో కలిసి గజ్వేల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మొదటి గురుకులాన్ని యాదగిరిగుట్టలో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనాథ పిల్లలకు అన్నితానై ఆదుకుంటామని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రివర్గ ఉప సంఘం తరఫున మాట ఇచ్చిన మంత్రి కేటీఆర్ ఇద్దరూ ఏడు సంవత్సరాలు దాటిపోతున్నా హామీలు నిలుపుకోలేదన్నారు. అనాథ చిన్నారులు రాష్ట్రంలో సమారు 10 లక్షల మంది ఉన్నారన్నారు. ఈనెల 15న అనాథలతో కలసి గజ్వేల్‌లో దీక్ష చేపడుతామన్నారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి యాదగిరి, జిల్లా ఇన్‌ఛార్జి శ్రీనివాస్, కో-కన్వీనర్ ముంద్రాతి కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల తాకిడికి కూలిన వంతెన



మిరుదొడ్డి, దుబ్బాక: కూడవెల్లి వాగులోని గోదావరి నీటి ఉద్ధృతికి అక్బర్‌పేట- భూంపల్లి మండల కేంద్రం శివారులో దశాబ్దాల క్రితం నిర్మించిన లోతట్టు వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. వంతెన కూలిపోయిన సమయంలో వాహనదారుల రాకపోకలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కొండపోచమ్మ సాగర్ కాలువ ద్వారా గోదావరి జలాలను కొడకండ్ల వద్ద ఇటీవల ఎంపీ విడుదల చేశారు.

## అనుమతి లేని వెంచర్లపై అధికారుల కన్నెర్ర

మహబూబాబాద్,: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్లపై పురపాలక సంఘం పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. 'అక్రమ వెంచర్లు.. కొనుగోలుదారులకు అవస్థలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మరిపెడ రోడ్‌లోని ఈవీఎం గోదాం, రజాలిపేట రోడ్‌లో కంబాలచెరువు, తొర్రూరు రోడ్‌లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో నిర్మించిన అంతర్గత రహదారులను యంత్రాలతో ధ్వంసం చేశారు.ఆ ప్రాంతాల్లో బోర్డులను ప్రదర్శించారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారి నవీన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా వెంచర్లు చేసిన స్థిరాస్తి వ్యాపారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. నిబంధనలకు అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామన్నారు.

## నూతన ఎమ్మార్వో ను కలిసిన ఎల్కతుర్తి జర్నలిస్టుల సంఘం





**ఎల్కతుర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతనగా తాహసిల్దారుగా జగత్ సింగ్ బాధ్యతలు చేపట్టిన తహసీల్దారులు ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు మొత్తం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించడం జరిగినది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాణాల ధన రెడ్డి కోశాధికారి వల్లాల వేణు, ఎర్రోళ్ల జగన్, దుగ్యాల దేవేందర్ రావు, ఇంగే రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు కందుకూరి రాజన్న (ప్రజామంటలు), జనం సాక్షి ఇంగే అశోక్, తెలంగాణ తేజ సతీష్ చారి, తెలంగాణ వాణి సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారాస ముఖ్య కార్యకర్తల సమావేశం - దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

జగిత్యాల పట్టణ ఎల్.జి. గార్డెన్స్ లో రాయికల్ పట్టణ, మండల, జగిత్యాల అర్బన్, రూరల్, సారంగాపూర్, భీర్ పూర్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉ దేశించి రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, లైబ్రరీ చైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్ అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం అని అన్నారు..కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చెందే విధంగా సూచనలు చేయాలని, పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారు అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కేసిఆర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణాలకు, గ్రామాలకు కోట్ల లో నిదులు కేటాయించడం జరిగింది అని లెక్కలతో సహా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా ఎంపికైన గాయత్రి కళాశాల పూర్వ విద్యార్థిని 'మానస' సన్మానించిన కళాశాల యాజమాన్యం



**జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఐ ఫలితాలలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ మరియు పిజి కళాశాల పూర్వ విద్యార్థిని మౌటం మానస ఎస్సైగా ఎంపికైందని కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ముష్క వీర రాజు మాట్లాడుతూ మా గాయత్రి డిగ్రీ కళాశాలలో 2019- 22 విద్యా సంవత్సరంలో చదివినటువంటి ఓదెల మండలం శానగోండ గ్రామానికి చెందిన మౌటం మానస ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలపారు. మా కళాశాలలో చదివేటువంటి విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షల పైన ప్రత్యేక అవగాహన కల్పించడం ఈ అమ్మాయి జాబు సాధించడం దానికి నిదర్శనం అని కొనియాడారు. రానున్న రోజుల్లో మరికొన్ని ముఖ్యమైన ప్రముఖమైన కంపెనీలతో మాట్లాడి మా కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మౌటం మానస కు కరస్పాండెంట్ ముష్క వీర రాజు, ప్రిన్సిపాల్ సర్దన కుమార్ పుష్ప గుచ్చం ఇచ్చి, శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరీష్ అంజిబాబు, తహేరా బేగం, రమేష్, చంద్రయ్య, సాగర్, మధుకర్, భాస్కర్, కరుణ, ప్రశాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నయా రియల్ దందా ఎకరాల్లో కొనుగోలు, గజాల్లో అమ్మకాలు వెంచర్ చేయకుండానే అరచేతిలో వైకుంఠం







**ఎల్కతుర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పెంచికలపేట్ గ్రామ శివారిలో ఎకరాల్లో కొనుగోలు గజాలలో అమ్మకాలు వెంచర్ చేయకుండానే అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. నయా రియాల్టీ దందా మ్యాపు పై ప్లాట్లు అమ్మకాలు కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి రెవెన్యూ అధికారుల అండతో ఆగని రిజిస్ట్రేషన్లు జీరో వన్ ఈఎల్ కే జీరో టు రియల్ ఎస్టేట్ వెంచర్ వద్ద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది 01 ఈ ఎల్ కె జీరో త్రీ వెంచర్ కు సంబంధించిన మ్యాప్ జీరో వన్ ఈ ఎల్కేజీ ఫోర్ ప్లాట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్న వ్యవసాయ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కొత్త తరహా దందాకు తెర లేపారు. వెంచర్ ఏర్పాటు చేయకుండానే ప్లాట్లు కొనుగోలుదారులకు అరచేతిలో వైకుంఠము చూపిస్తున్నారు. కేవలం కాగితాల్లో మ్యాపులను చూపించి ప్లాట్ల విక్రయాలు సాగిస్తున్నారు. వెంచర్ అనుమతులకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్సీ లకు ఎగనామం పెట్టి ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి కొడుతున్నారు. రెవెన్యూ అండదండలతో రియల్ దందా మూడు పువ్వులు, ఆరు కాయలు మాదిరిగా ఎల్కతుర్తి మండలము పెంచికల్ పేట గ్రామ శివారులో రియల్ దందా కొనసాగుతుంది. మండల పరిధి పూర్తిగా కాకతీయ అర్బన్ డెవలప్ అథారిటీ (కూడా) పరిధిలో ఉండటంతో హనుమకొండ కరీంనగర్ ప్రధాన రహదారి ఎన్ హెచ్పీ 563 కి ఇరు పక్కల వ్యవసాయ భూముల ధరలు ఆకాశనంటాయి ఒక ఎకరానికి రెండు కోట్లకు పైగా ధర పలుకుతుంది దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కళ్ళు ఈ ప్రాంతం పై పడింది నిబంధన మేరకు వ్యవసాయ భూములను నాలా కన్వీనర్లను చేసి ప్రభుత్వ అనుమతులతో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయించాలి. కానీ ఇందుకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు పొందకుండా కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని కాగితాల్లో మ్యాపులు వేయించి ఎలాంటి హద్దులు ఏర్పాటు చేయకుండా రెవెన్యూ అధికారుల అండదండలతో గజాల్లో ప్లాట్లు విక్రయాలు సాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికారుల అండదండలు పెంచికలపేట గ్రామ శివారులో హనుమకొండ కరీంనగర్ ఎన్ హెచ్ 563 కి అనుకుని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వే నంబర్ 4950 లో 3.18 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి చుట్టూ హద్దులు ఏర్పాటు చేశాడు. వెంచర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు పొందలేదు కొనుగోలు చేసిన భూమిలో 240 గజాల చొప్పున 33 ప్లాట్లుగా మ్యాప్ తయారు చేసి దాని ఆధారంగా విక్రయాలు సాగిస్తున్నాడు కొనుగోలుదారులను బురిడీ కొట్టించి గజానికి రూ. 15,000 చొప్పున ప్లాట్లు విక్రయిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇందులో కొన్ని ప్లాట్లు ఇప్పటికే రిజిస్ట్రేషన్ తో పాటు నాలా కన్వీనర్షన్ సైతం అయ్యాయి. కనీసం ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తికి తన ప్లాటు ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు.

## వైన్స్ టెండర్లపై ఉన్న శ్రద్ధ పేదలకు ఇవ్వాల్సిన గృహలక్ష్మి పథకంపై లేదు

**జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

వైన్స్ టెండర్లపై ఉన్న శ్రద్ధ పేదలకు ఇవ్వాల్సిన గృహలక్ష్మి పథకంపై ఎంత మాత్రం లేదని జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి. మాజీద్ అన్నారు. మంగళవారం ధర్మపురి శ్రీనివాస్, మాజీద్ గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తుదారుల సరళి ఎలా ఉందోనని మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన సందర్భంగా పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. పేద ప్రజలు స్థానిక మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన అక్కడ అధికారులకి సరైన గైడ్ లైన్స్ ప్రభుత్వం తెలియజేయకపోవడం బాధకరమని అన్నారు. గడువు కూడా మూడు రోజులే ఇవ్వడం పట్ల ప్రజలందరూ తీవ్ర అసహనానికి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి వైన్స్ టెండర్లపై విధి విధానాలు ఇవ్వడంలో ఉన్న శ్రద్ధ గృహలక్ష్మి పతకం అమలుకు వీధి విధానాలు చెప్పడంలో లేదని, ప్రజలందరు ఈ పథకాన్ని ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఆదాయం, కులం, రిజిస్ట్రేషన్ దానికి సంబంధించిన వివరాలను పథకానికి సంబందించిన సమాచారాన్ని మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు వెంటనే పత్రిక రూపకంగా సోషల్ మీడియా ద్వారా అవగాహనా కల్పించాలని డిమాండ్ చేశారు. వైన్స్ టెండర్ లకు



18 రోజులు ఇస్తున్న ఈ ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి 3 రోజులు గడువు ఇవ్వడం సరైన పద్ధతి కాదని, దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని శ్రీనివాస్, మాజీద్ ప్రభుత్వాన్ని కోరారు.

## జహీర్ అలీ ఖాన్ మృతి పట్ల సంతాపం : టీయూడబ్ల్యూజే - ఐజేయూ




**జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

పౌరహక్కుల పరిరక్షణోద్యమ నాయకులు, మలిదశ తెలంగాణ ఉ ద్యమకారులు, గొప్ప ప్రజాస్వామికవాది, సియాసత్ ఉర్దూ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ ఆకస్మిక మృతి పట్ల జనగామ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, కార్యదర్శి సురిగెల బిక్షపతి యాదవ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంటర్ వద్దా జహీర్ అలీ ఖాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా అధ్యక్ష, కార్యదర్శిలు మల్లారెడ్డి, బిక్షపతి లు మాట్లాడుతూ.... మలిదశ తెలంగాణ ఉద్యమంలో జహీర్ అలీ ఖాన్ మడమతిప్పకుండా పోరాడిన ఉద్యమకారుడని వారన్నారు. అలాగే సియాసత్ ట్రస్ట్ ద్వారా ఎన్నో పేద ముస్లిం కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ ఆపద్బాంధవుడిలా నిలిచారని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు కొనియాడారు. ఈ సందర్బంగా జహీర్ అలీ ఖాన్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వెంకట స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కేమిడీ ఉపేందర్, ఉపాధ్యక్షులు ఏజాజ్, జంపాల శ్రీను, జమాల్ షరీఫ్, సద్దానపు భాస్కర్, జైపాల్ రెడ్డి, మని, రవీందర్, అజీమ్, ఫైసల్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

పట్టణంలోని ముస్లిం మైనారిటీ జర్నలిస్టులు సోమవారం రాత్రి నాయింనగర్ లోని వక్ఫ్ భవనంలో సీనియర్ జర్నలిస్టు, కోరుట్ల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సలీం ఫారుఖీ, ఆన్వర్ సిద్దీఖీ ల అధ్యక్షత సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా ఆన్వర్ సీద్దీఖీ (రాష్ట్రీయ సహారా ఉర్దూ ప్రింట్ మీడియా), ఉపాధ్యక్షులు చాంద్ (అదాబ్ తెలంగాణ ఉర్దూ ప్రింట్ మీడియా), ఎండి ఫేరోజ్ ఉజ్ జామా (సాదే దక్కన్, ఉర్దూ ప్రింట్ మీడియా), అబ్దుల్ ఖలీల్ (న్యూస్ పేజ్ ప్రింట్ మీడియా), ప్రధాన కార్యదర్శి ముక్రం బేగ్ (ఫోర్ సైడ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా), న్యాయ సలహాదారులు ఆనాస్ (వాన్ టివి) ఏజాస్, కోశాధికారి సలావోద్దిన్ (నేటి మనదేశమ్ ప్రింట్ మీడియా), సహాయక కార్యదర్శిలు అబ్దుల్ మతిన్ (చురకలు ప్రింట్ మీడియా), ఎండి వాస్కేఉర్ రెహమాన్ సహాపే దక్కన్ ఉర్దూ ప్రింట్ మీడియా), మొహమ్మద్ ఇలియాస్ (రహేనుమా ఏ దక్కన్), షేక్



మహబూబ్ అలీ (ప్రజాపక్షం ప్రింట్ మీడియా), ప్రచార కార్యదర్శిలు షేక్ రహీం (పోలీస్ నజర్ న్యూస్ ఇండియా), ఎండి రఫీ (వార్త మిర్రర్ ప్రింట్ మీడియా), అబ్దుల్ రెహన్ పాష (ఆర్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా), ఎండి. హుస్సేన్ (వార్త లోకం ప్రింట్ మీడియా), ఎండి. సుమీర్ ( మున్సిఫ్ ఎలక్ట్రానిక్ మీడియా), అబ్దుల్. రహీం (షమా న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని సీఎంకు పోస్ట్ కార్డులు రాసిన రెండో ఏఎన్ఎంలు



**జగిత్యాల ఆగస్ట్ 08( ప్రజామంటలు)**

ముఖ్యమంత్రికి వినమ్ర నమస్కారములతో విన్నవించుకొనునది, రెండో ఏఎన్ఎంలు (మేము) గత 16 సంవత్సరాలుగా జాతీయ ఆరోగ్య మిషన్ లో 2వ ఏఎన్ఎం లుగా సేవలు అందిస్తున్న విషయం మీకు విదితవే. అందరూ ఉద్యోగులను మీరు కన్న బిడ్డలుగా చూసుకుంటున్నారు. అదే క్రమములో మమ్మల్ని (రెండో ఏఎన్ఎంలు) కూడా రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయగలరని, మిగిలిన వారికి మినిమం పే స్కేల్ అమలు చేయాలని కోరుకుంటున్నామని తెలంగాణ రెండవ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ కోరారు.



మంత్రి గంగుల కమలాకర్ కబ్జా చేసిన వక్ఫ్ బోర్డు భూముల బండారాన్ని బయటపెట్టి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సమద్ నవాబ్ ని టాస్క్ ఫోర్స్ పోలీసులచే అరెస్టు చేయించినందుకు నిరసనగా ఈరోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ముందు ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకులు.

## పెన్షనర్ భవన్లో "గద్దర్" సంతాప సభ



**జగిత్యాల ఆగస్టు 08 (ప్రజామంటలు)**

ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం అన్నారు. మంగళవారం తమ సంఘ భవనంలో గద్దర్ సంతాప సభ నిర్వహించగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగరాజం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగరాజం మాట్లాడుతూ నిజాం రజాకార్ల అరాచకాలపై గద్దర్ పాడిన పాట నేటికి ప్రజల్లో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పాడిన పాటలే ఉద్యమాన్ని మలిదశకు చేర్చాయన్నారు. గద్దర్ మరణం తెలంగాణ గేయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని భౌతికంగా గద్దర్ మనమధ్యలో లేకున్నా ఆయన పాడిన పాటలు వున్నంతకాలం చిరస్థాయిగా నిలిచివుంటారని గంగరాజం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ 1, 2 అధ్యక్ష, కార్యదర్శులు కొలిచాల రవీందర్, విటలయ్య, రాష్ట్ర కౌన్సిలర్ కనపర్తి నాగభూషణం, మాజీ అధ్యక్షులు పెద్ది ఆనందం తోపాటు పలువురు ఉన్నారు.

## తల్లిపాల వారోత్సవాలుహాజరైనా చిలక రవీందర్



**చొప్పదండి ఆగస్ట్ 08 (ప్రజామంటలు)**

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం నందు ఐసిడిఎస్ శాఖ ద్వారా తల్లిపాల వారోత్సవం జరుపబడింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలక రవీందర్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఇట్టి కార్యక్రమాన్ని బిడ్డకు తల్లిపాల అవశ్యకత గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రోటీన్లు కొవ్వు, విటమిన్లు అధికంగా లభిస్తాయని, కాన్పు తర్వాత రెండు మూడు రోజులలో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమని, అవి పట్టిస్తే బిడ్డకు రోగ నిరోధక శక్తి,మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. కావున బిడ్డకు తల్లి పాలను కనీసం రెండు సంవత్సరాల వరకు ఇవ్వాలని తల్లిపాలకు మించిన ఆహారం మరొకటి లేదని, తల్లులు ఇట్టి విషయాన్ని విస్మరించవద్దని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ కస్తూరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, గౌరవ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత, గౌరవ ఎంపిటిసి తోట కోటేశ్ స్థానిక అంగన్వాడీ టీచర్, ఆశ కార్యకర్తలు, తల్లులు స్థానిక ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# పశుగ్రాసం కొరత - విత్తనాల సబ్సిడీకి స్వస్తి



ఇచ్ఛాపురం:మూగజీవాలకు పశుగ్రాసం కొరత వెంటాడుతోంది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పశుగ్రాసం కొరత ఏర్పడుతుందన్న ముందుచూపుతో.. గత టీడీపీ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల పెంపకానికి చేయూతనిచ్చింది. వ్యవసాయ, పశుసంవర్ధకశాఖలు కలిసి మేలైన బహువార్షికం, ఏక వార్షికం గడ్డి విత్తనాలను సబ్సిడీపై అందించి క్షేత్రాల పెంపకానికి తోడ్పాటునిచ్చాయి. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వాటికి స్వస్తి పలికింది. ఫలితంగా పాడి రైతులకు పశుపోషణ భారంగా మారింది. యాంత్రీకరణ అన్నదాతలకు లాభదాయకంగా ఉన్నా, పాడి పరిశ్రమపై ప్రభావం పడుతోంది. గతంలో వరి పంటను కూలీలు కోసేవారు. వరి గడ్డి లభించేది. ప్రస్తుతం అధిక శాతం యంత్రాలు వాడుతుండడంతో గడ్డి దొరకడం లేదు. వైసీపీ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల పెంపకానికి ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దీంతో పశుగ్రాసం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డిమాండ్ పెరిగి అధిక ధరలకు సుదూర ప్రాంతాల నుంచి పశుగ్రాసాన్ని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని పాడిరైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో చాలా మండలాల్లో పాడిపశువులు పెంచుతూ.. అత్యధిక మంది జీవనం సాగిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ గణాంకాల ప్రకారం 2.20 లక్షల పాడి పశువులు, 25 వేల వరకు గేదెలు ఉన్నాయి. సుమారు 1.85 లక్షల హెక్టార్లలో వరి పంట సాగు చేస్తున్నారు. కూలీల కొరతతో అధిక శాతం రైతులు యంత్రాలతో వరి కోతలు పూర్తి చేశారు. కొంతమంది తమ పాడి పశువుల పోషణకు కూలీలతో కోతలు కోయించారు. యంత్రాల వినియోగంతో పశువుల సంఖ్యకు సరిపడా గడ్డి దొరకడం లేదు. ఒక్కో పశువుకు రోజుకు నాలుగు నుంచి ఆరు కిలోల గడ్డి అవసరమవుతుందని పోషకులు చెబుతున్నారు. ట్రాక్టరు లోడు వరి గడ్డి సుమారు రూ.10 వేలు పలుకుతోంది. ఫలితంగా పశుపోషణ పాడి రైతులకు భారంగా మారింది. ప్రభుత్వం స్పందించి పశుగ్రాస క్షేత్రాల పెంపకాలకు ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు. పశుగ్రాసం కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం. దాణా ధరలు అధికమయ్యాయి. పాడి పశువుల పోషణ గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వం గతంలో మాదిరి రాయితీపై విత్తనాలు అందించి క్షేత్రాల సాగుకు చేయూత ఇవ్వాలి. గతంలో పశుగ్రాస క్షేత్రాలు సాగును అమలు చేశాం. ప్రస్తుతం రైతుభరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు రాయితీపై గడ్డి విత్తనాలు అందజేస్తున్నాం. వారి సొంత స్థలంలో విత్తనాలు వేసి పెంచుకోవచ్చు. రాయితీపై సమీకృత దాణా సరఫరా చేస్తున్నాం.

# మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్



మచిలీపట్నం: మహిళా సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోజూ అనీమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జేసీ అపరాజితసింగ్, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చల్లపల్లి మండల పరిషత్‌కు చెందిన రాజీవ్‌గాంధీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 18 దుకాణాలకు 2011 నుంచి వేలం నిర్వహించడం లేదని విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. పోర్టుకు అనుసంధాన రహదారుల కోసం భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ.1.50 కోట్లు నష్టపరిహారం చెల్లిస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోతేపల్లికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఆధార్ కేంద్రం ప్రారంభం: ఆధార్ నవీకరణ సేవల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కేంద్రం ద్వారా అందించే సేవలపై సిబ్బందిని ఆరా తీశారు. జాతీయ రహదారి పనులు సమన్వయంతో చేపట్టాలి: జాతీయ రహదారులకు సంబంధించిన పనులను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం విజయవాడ తూర్పు, పశ్చిమ బైపాస్ రహదారిపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. జాతీయ రహదారి -16కు సంబంధించి గన్నవరం నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడు నుంచి ఉయ్యూరు మీదగా గుంటూరు వైపు వెళ్లే పనులను ఆయా శాఖల అధికారులు చర్చించి చేపట్టాలన్నారు. జేసీ అపరాజితసింగ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. జగనన్న లేఔట్‌ల్లో గృహ నిర్మాణాల లక్ష్యం పూర్తి చేసే విషయంలో అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో జేసీ అపరాజితసింగ్‌తో కలిసి గృహనిర్మాణాల పురోగతి, ఇతర సమస్యలపై మండలాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# మాదకద్రవ్యాల నివారణకు పటిష్ట ప్రణాళిక



శ్రీకాకుళం అర్బన్: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా పెంచాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. జాతీయ బాలల హక్కుల కమిషన్, మాదకద్రవ్యాల నిరోధక శాఖలు సంయుక్తంగా రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలని, ఇందుకోసం పటిష్ట ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. మత్తు కలిగించే పదార్థాలను విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. మద్యం షాపుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మందుల షాపులు, ఇతర ట్రేడర్స్‌తో సమావేశాలు నిర్వహించి, చట్టంలోని అంశాలను వివరించాలని చెప్పారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ విద్యాసంస్థల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ అనంతలక్ష్మి, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వరరావు, జాయింట్ యాక్షన్ ప్లాన్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.వి రమణమూర్తి, డిఎంహెచ్ఓ మీనాక్షి, ఔషధ నియంత్రణశాఖ, జిల్లా బాలల సంరక్షణాధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'యువగళం'తో వైసిపి నాయకుల్లో అలజడి



పలాస: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్రతో వైసిపి నాయకుల్లో అలజడి మొదలైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగావిలేకరులతో ఆమె మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర వల్ల రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాధరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయన్నారు. ఆ భయంతోనే జగన్ కొందరు అధికారులు, పోలీసులతో పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తు న్నారని విమర్శించారు. పాదయాత్ర బంగారు పాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేశారని, అన్ని అనుమతులు ఉన్నా మూడు వాహనాలను సీజ్ చేసి బహిరంగ సభ జరగకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. తిరిగి లోకేష్ సహా టిడిపి నాయకులపై కేసులు పెట్టడం దారుణమని అన్నారు. జగన్ పాదయాత్రను అధికారంలో ఉన్న టిడిపి అడ్డుకోలేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం ఇటువంటి నీచ రాజకీయాలు ఎక్కడా చూడలేదనిమండి పడ్డారు. జగన్ ఎన్ని అడ్డంకులు సష్టించినా సరే లోకేశ్ పాదయాత్రను విజయవం తం కావడం ఖాయమన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, ఎస్.నవీన్, కొవ్వూరు సురేష్, జోగమల్లి, శంకర్, ఆత్మారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్లు వెంటనే ప్రారంభించాలి



ఎటపాక:రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తునికాకు టెండర్లను వెంటనే ప్రారంభించాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాక అర్జున్ దొర డిమాండ్ చేశారు. గిరిజన సంఘం కార్యాలయంలో బుద్దుల భద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ దొర మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగాక రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు బీడీ ఆకు సేకరణను పూర్తిగా మర్చిపోయారని, ఆదివాసీల ఉపాధిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలకు తునికాకు సేకరణ ద్వారా రావాల్సిన ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్కకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 నుండి 2022 వరకు తునికాకు సేకరణ బోనస్ చెల్లించకుండా సేకరణదారుల శ్రమని ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పెండింగ్లో ఉన్న బోనస్‌లను జాప్యం చేయకుండా వెంటనే సేకరణదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలైన ఒడిశా, చత్తీస్‌ఘడ్‌లో కట్టకు రూ.4 నుండి రూ.5 ఇస్తుంటే, ఎపి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. బోనస్ పేరుతో పచ్చికట్టకు సరైన ధర చెల్లించడం లేదని, బోనస్ కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చింతూరు డివిజన్లో నాణ్యమైన తునికాకు లభ్యమవుతుందని, కావున బోనస్ లేకుండా ఒకేసారి పచ్చి కట్టకు రూ.5 చొప్పున చెల్లించాలని, తక్షణమే టెండర్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు సవలం రాము, నక్కా సూరిబాబు, పొడియం దశరథ్, లక్ష్మీనారాయణ, రమాదేవి, కమల, రాములమ్మ, రత్తమ్మ, చిట్టెమ్మ, అంజి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆశా'లను కార్మికులుగా గుర్తించాలి




శ్రీకాకుళం ప్రతినిధి: ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పోశమ్మ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ జిల్లా 5వ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్‌ల పేరుతో ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులను తీవ్ర శ్రమదోపిడీ చేస్తోందని విమర్శించారు. ఆశావర్కర్లకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్)కు కోత విధించడం అన్యాయమన్నారు. వేతనాలు అం`కొరగా చెల్లిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై అధిక పనిభారం మోపుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ఆశాలు తీవ్ర పని ఒత్తిడి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలను సచివాలయాలకు అనుసంధానం చేసి అందించాల్సిన సేవల పరిమితిని పెంచడంతో తీవ్ర వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని చెప్పారు. ఆశాలకు నిర్దిష్ట పని గంటలంటూ ఏమీ లేవని, రాత్రీ పగలనక పనిచేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 60 ఏళ్లు నిండిన ఆశాలను రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ పేరుతో ఇంటికి పంపేస్తోందన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదని విమర్శించారు. ఆశా వర్కర్లను ఉద్యోగులుగా పరిగణించి వారిని అన్నిరకాల సంక్షేమ పథకాలకు అనర్హులను చేయడం సరికాదన్నారు. ఆశాలపై ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం పనిభారం పెంచుతుంటే, మరోవైపు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించకపోతే దేశ సంపదంతా అదానీ, అంబానీలపరం అవుతుందని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్మికులను ఆధునిక నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వారిని బానిసలుగా మార్చాలని చూస్తోందని విమర్శించారు. జిఎస్‌టి భారాలు సామాన్యుల పైనే ఎక్కువ పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు, సామాన్యులపై భారాలు అనే విధంగా కేంద్ర బిజెపి పాలన ఉందని విమర్శించారు. మోడీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సంఘటితం కావాలన్నారు. అంతకుముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమణి జెండాను ఆవిష్కరించారు.

# పథకాలను వినియోగించుకోవాలి




చీరాల: రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం వార్డులో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ ఐసయ్య, 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత, మల్లెల రాజశేఖర్, వార్డు నాయ గొర్రెముచ్చు సోనీ, డేటా విజరు, డేటా రవి, డేటా జోసఫ్, గొర్రెముచ్చు విజరు, జోతుల అశోక్, కాగితాల ఉదరు, మల్లెల రత్న రాజు, కౌన్సిలర్లు స్వాతి, చుక్కా నాగలక్ష్మి, మించాలా సాంబశివరావు, కలవకూరి యానదిరావు, చీమకుర్తి బలకృష్ణ, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, ఎబినేజర్, తోకల అనిల్, కోలా శివ, మహిమూద్, సల్లూరి అనిల్, కట్ట చంద్ర, మల్లీ రామకృష్ణ, కాగితాల ప్రకాష్, డొక్కా ప్రవీణ్, వాసిమల్ల బ్రదర్స్, యాతం క్రాంతి, యాతం మేరీ బాబు, గోలి గంగాధర్, జంగా ప్రేమ్ కుమార్, తేళ్ల రాంబాబు, షేక్ మస్తాన్, గద్దం శ్రీను, చావలి వాసు, కట్ట గంగయ్య, జమ్మి ప్రసాద్ రెడ్డి, పులి హరికృష్ణ, పసుపులేటి కోటయ్య, కత్తుల దుర్గారావు, పలువురు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి



శ్రీకాకుళం:జిల్లావ్యాప్తంగా ధాన్యం నిల్వలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, భవిరి కృష్ణమూర్తి, పొందూరు చంద్రరావు అన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ వినతులను స్వీకరించారు.లక్ష్యాలు పూర్తయ్యాయని చెప్తూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడం లేదని నాయకులు ఫిర్యాదు చేశారు. పెసర, మినుము పంటలు ఉన్నందున చాలామంది నూర్పులు పూర్తి కాలేదన్నారు. ఒడిశా ధాన్యంతో లక్ష్యాలు పూర్తి చేశారని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ పూర్తయిందని మిల్లర్లు ధాన్యం తీసుకోకపోవడంతో పొలంలో ఉన్న ధాన్యాన్ని అడవి పందులు తినేస్తున్నాయని, కొన్నిచోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు గడువు పెట్టకుండా ధాన్యం కొనుగోలు సమయం పెంచాలని, ఏ మండలంలోని ధాన్యాన్ని ఆ మండలంలోని మిల్లుకి పంపాలని కోరారు. జెసి నవీన్ స్పందిస్తూ సమస్య ఉన్న చోట లక్ష్యాన్ని పెంచుతామని హామీనిచ్చారు.రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉపాధి కూలీల కుటుంబాలకు రూ.25లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం డిమాండ్ చేశారు. ఆమదాలవలస రూరల్ మండలం మండాదిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంబటి సత్తెమ్మ, అమలాపురం గౌరమ్మ, మురువందల పాపమ్మ, కురమా లక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని అన్నారు. వీరి కుటుంబాలకు మానవతా దృక్పథంతో రూ.7.5 లక్షల మేర పరిహారం చెల్లించేందుకు వీలుందని డ్వామా పీడీ కలెక్టర్‌కు వివరించారు.జిల్లాలో ఎస్‌టి ధ్రువీకరణ పత్రాల మంజూరుపై కమిషన్ నడుస్తుండగా కవిటి తహశీల్దార్ ఎస్‌టి ధ్రువపత్రం మంజూరు చేయడాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి ఆక్షేపించారు. కలెక్టర్‌కు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సవర కుమార్, చుక్కరావు, జి.రమణమూర్తి, తదితరులు ఉన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంటకరావు, పాతపట్నం నియోజకవర్గంలోని రైతులు కోరారు. హిరమండలం మండలం ఎం.అవలంగి గ్రామానికి చెందిన బురగపు రాజేశ్వరి ఇల్లు కాలిపోవడంతో 10.40 సెంట్ల భూమి పట్టా కాలిపోయి ందని,నకలు ఇప్పించాలని కోరారు. సుభలై గ్రామానికి చెందిన ఎ.అప్ప న్న తన తండ్రి పేరున 13.5 సెంట్ల భూమి ఉందని, పాస్ పుస్తకం ఉందని, కొందరు స్థలం ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 193 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్, జెడ్‌పి సిఇఓ వెంకటరామన్, నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జివి.చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఎస్ఓ వెంకటరమణ, వ్యవసా యశాఖ జెడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# 'స్పందన'ను క్షేత్ర స్థాయిలో పరిశీలించండి: కలెక్టర్



బాపట్ల జిల్లా: జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే సంబంధిత అధికారులచే వెంటనే విచారణ చేపట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అర్థవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా గురువారం గ్రామాల్లో పర్యటించాలన్నారు. శనివారం గృహ నిర్మాణా లను లేఔట్స్ వారీగా కేటాయించిన అధికారులు జగనన్న లే ఔట్స్ పరిశీలించాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు ముఖ ఆధారిత హాజరు యాప్ ద్వారా నూరు శాతం వేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు కలెక్టర్ మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌర సరఫరాల శాఖ డిఎం శ్రీలక్ష్మి, డిఎస్ఓ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.



# అందమైన సొగసును విల్లులా వంచిన వాణి

బాలీవుడ్ హాట్ బ్యూటీల్లో వాణికపూర్ ఒకరు. ఎప్పటికప్పుడు గ్లామర్ ఫోజులతో కుర్రకారును అలరించడంలో ఆమె ముందుంటారు. శుద్ధ్ దేశీ రొమాన్స్ మూవీతో ఆమె బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చారు. ఈ మూవీలో ఆమె సుశాంత్ సింగ్ రాజ్ పుత్ సరసన నటించారు. అప్పటి నుంచి వరసగా ఛాన్స్ లు అందిపుచ్చుకొని ముందుకు దూసుకుపోతోంది. సినిమాల్లో మాత్రమే కాదు ఆమె సోషల్ మీడియాలో కూడా తన అందాలతో విస్పోటనం చేస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు గ్లామర్ డోస్ పెంచుతూ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె బ్లాక్ కలర్ డ్రెస్ లో మెరిసింది. క్లీవేజ్ షో చేసి ఆకట్టుకుంది. ముందర అందాలను ఎరగా వేసి ఆకట్టుకుంది. థైస్ షోతో మ్యాజిక్ చేసింది. తన శరీరాన్ని విల్లులా వంచి మరీ హాట్ లుక్స్ తో అదరగొట్టింది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. హాట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వాణి వార్ మూవీలో హృతిక్ రోషన్ సరసన నటించింది. ఆ మూవీ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. త్వరలోనే వార్ 2 మూవీ కూడా ప్రారంభం కాబోతోంది. మరి ఆ మూవీలో వాణి ఉంటుందో లేదో చూడాలి. ఇక వాణి కపూర్ చివరిగా రణ్బీర్ కపూర్ సరసన 'షంషెరా'లో నటించింది. కొత్తగా ఆమె ఎలాంటి ప్రాజెక్ట్స్ ఒప్పుకున్నట్లు సమాచారం అయితే లేదు. కాగా వాణి కపూర్ తెలుగులోనూ ఓ సినిమాలో నటించింది. ఆహా కళ్యాణం సినిమాలో నటించింది. అందులో నాని హీరోగా నటించారు. ఈ మూవీ లో నాని వాణి పెయిర్ చాలా బాగుంది. రొమాంటిక్ సీన్స్ లోనూ అదరగొట్టారు. వెడ్డింగ్ ప్లానర్స్ గా వీరిద్దరూ కనిపిస్తారు. కానీ ఈ మూవీ తెలుగు జనాలకు సరిగా ఎక్కలేదు. దీంతో మూవీ ఫ్లాప్ గా మారింది. కాగా ఆ సినిమా తర్వాత ఆమె మళ్లీ తెలుగులో కనిపించింది లేదు. బాలీవుడ్ లో మాత్రం అదరగొట్టింది. ఈ బ్యూటీకి ఫ్యాన్స్ మాత్రం విపరీతంగా ఉన్నారు. మరి భవిష్యత్తులో ఎలాంటి ప్రాజెక్టులతో అలరిస్తుందో చూడాలి.

# ఇక నన్ను వదిలేయండి.. అనసూయ



టాలీవుడ్ హాట్ యాంకర్ అనగానే ముందుగా అనసూయ పేరు వినపడుతుంది. జబర్దస్త్ కామెడీ షోకి యాంకర్ గా ప్రయాణం మొదలుపెట్టిన ఆమె ప్రస్తుతం టాలీవుడ్ బిజీ నటిగా మారిపోయింది. ఎప్పుడైతే రంగస్థలం సినిమా చేసిందో అప్పటి నుంచి ఆమెకు వరసగా అవకాశాలు వస్తూనే ఉన్నాయి. నటిగా తన కెరీర్ కి ఉపయోగపడే పాత్రలను ఎంచుకుంటూ ముందుకు దూసుకుపోతోంది. ఇక అనసయ ఎప్పుడూ వివాదాల్లోనూ ఉంటుంది. కావాలని కాకపోయినా ఆమె తన అభిప్రాయాలు చెప్పడం కూడా వివాదానికి దారితీసిన సందర్భాలు ఉన్నాయి. ఆమె సోషల్ మీడియాలో ఏం షేర్ చేసినా దానిని ట్రోల్ చేసి ఆమెను ఇబ్బంది పెడతూనే ఉంటారు. తనను ఇబ్బంది పెట్టిన వారికి కూడా ఆమె గట్టిగానే సమాధానం చెప్పేది. కానీ ఈ మధ్య ఆమె వివాదాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఓ సారి తాను వివాదాలకు దూరంగా ఉండాలి అనుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ తో గొడవలకు దూరంగా ఉండాలి అనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అయినప్పటికీ ట్రోల్స్ ఆగలేదు. దీంతో ఆమె మరోసారి నెటిజన్లను వేడుకున్నారు. ఇక తనను వదిలేయండి ప్లీజ్ అని కోరడం విశేషం. తనకు చాలా రోజులుగా ఎన్నో మెసేజ్ లు వస్తున్నాయని రాజకీయంగా సినిమా పరిశ్రమకు సంబంధించిన ప్రముఖులను కించపరిచేందుకు తన పేరును ఉపయోగిస్తున్నారని అది చాలా అమర్యాదగా ఉందని ఆమె పేర్కొన్నారు. తనను తన పేరును కించపరచాలని అనుకుంటున్నారని ఆమె వాపోయింది. తనకు ఈ విషయంతో అస్సలు సంబంధం లేదని చెప్పింది. ఇది తన జీవితం అని తనకు నచ్చినట్లు ఉంటానని చెప్పింది. ఇక తాను కూడా ఒక మహిళ అనే విషయం గుర్తించాలంటూ ప్రాధేయ పడింది. తనకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదని తాను కూడా ఒక మనిషేనని తనకూ ఓ కుటుంబం ఉంటుందని అర్థం చేసుకోని తనను వదిలేయాలంటూ కోరడం గమనార్హం. ఈ మేరకు ఆమె ఓ ట్వీట్ చేశారు. ఇప్పుడు ఈ ట్వీట్ వైరల్ గా మారింది. ఇటీవల విజయ్ దేవరకొండకు తెలిసిన ఓ వ్యక్తి డబ్బులు ఇచ్చి మరీ తనను ట్రోల్ చేయిస్తున్నాడంటూ ఆమె కామెంట్స్ చేసింది. దాని ఫలితంగానే ఆమెను మరింత ఇబ్బంది పెడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. మరి ఆమె అంతలా వేడుకున్న తర్వాత అయినా నెటిజన్లు ఆమెను ట్రోల్స్ చేయకుండా ఆపుతారేమో చూడాలి.

# మెగా ఫ్యామిలీలో సంబర వాతావరణం





మెగా కుటుంబంలో సంబర వాతావరణం నెలకొంది. అందుకు కారణమేంటో ప్రత్యేకంగా చెప్పనకర్లేదు. మెగాస్టార్ చిరంజీవి తనయుడు, హీరో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు తల్లిదండ్రులయ్యారు. సోమవారం రాత్రే అపోలో హాస్పిటల్‌లో జాయిన్ అయిన ఉపాసన.. మంగళవారం తెల్లవారు జామున ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. రీసెంట్‌గానే రామ్‌చరణ్, ఉపాసన తమ 11వ పెళ్లిరోజును సెలబ్రేట్ చేసుకున్నారు. ఇప్పుడు మరో శుభవార్తను తెలియజేశారు. వీరికి 2012లో వివాహం అయ్యింది. పాప పుట్టిన సంగతి తెలియగానే కుటుంబ సభ్యులతో పాటు అభిమానులు సంతోషంగా ఉన్నారు. భర్త రామ్ చరణ్‌తో పాటు తల్లి శోభన కామినేని, అత్తమ్మ సురేఖ కొణిదెలతో కలిసి అపోలో ప్రో హెల్త్ హాస్పిటల్‌కు ఉపాసన వెళ్లారు. ఆ వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. డిసెంబర్‌లో రామ్ చరణ్, ఉపాసన కలిసి తాము పేరెంట్స్ కాబోతున్నామంటూ అధికారికంగా చేసిన ప్రకటనతో మెగా అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఆ మధ్య ఓ సందర్భంలో చిరంజీవి మాట్లాడుతూ జూలైలో చరణ్, ఉపాసనలకు బిడ్డ పుట్టే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఇంకా ముందుగానే వారింట సంబర వాతావరణం నెలకొంది. మరో వైపు హీరో రామ్ చరణ్ సైతం సినిమా షూటింగ్స్ నుంచి బ్రేక్ తీసుకుని మరీ తన సమయాన్నంతా ఉపాసనకే కేటాయిస్తూ వస్తున్నారు. ఆయన దర్శకుడు శంకర్‌తో కలిసి గేమ్ చేంజర్ అనే భారీ సినిమా చేస్తున్న సంగతి విదితమే. జూలై నెలలో శంకర్ మూవీకి సంబంధించిన షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఇప్పుడు రామ్ చరణ్ రిక్వెస్ట్ మేరకు షెడ్యూల్‌ను ఆగస్ట్‌కి మార్చారు. అందుకు కారణం ఉపాసనకు డెలివరీ అయిన కొన్ని రోజుల వరకు రామ్ చరణ్ ఫ్యామిలీతోనే తన సమయం గడపాలని నిర్ణయించుకోవటమే అందుకు కారణమని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ వచ్చే ఏడాదిలో రిలీజ్ అవుతుంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో రామ్ చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కియారా అద్వాని హీరోయిన్. దిల్ రాజు, శిరీష్ నిర్మాతలు.


# వరుణ్ తేజ్.. ఒక రొమాంటిక్ స్టిల్




మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన వరుణ్ తేజ్... మొదటి నుంచి విభిన్నమైన కథలను చేస్తూ.. విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ఏడాది ఎఫ్ 3 లాంటి కామెడీ ఎంటర్ టైనర్ మూవీతో అలరించిన వరుణ్ తేజ్ ఈ సారి ఫుల్ యాక్షన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. వరుణ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం గాంఢీవధారి అర్జున. ఈ సినిమాకు టాలీవుడ్ స్టైలిష్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన టీజర్ ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటున్నాయి. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైన్ మూవీగా తెరకెక్కిన గాంఢీవధారి అర్జున సినిమా ఆగస్ట్ 25 న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ సినిమాలో వరుణ్ కు జోడీగా సక్షి వైద్య హీరోయిన్ గా నటిస్తుంది. ఈరోజు ఆమె బర్త్ డే సందర్భంగా చిత్ర యూనిట్ బర్త్ డే విషెష్ చెబుతూ... ఓ రోమాంటిక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో వరుణ్ తేజ్ సక్షి వైద్య... రోమాంటిక్ లుక్ లో కనిపిస్తున్నారు. ఇక సక్షి వైద్య అఖిల్ నటించిన ఏజెంట్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ మూవీ వరుణ్ తేజ్ ఇప్పటి వరకూ నటించిన సినిమాలన్ని కంటే ఎక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇందులో యాక్షన్స్ సీన్స్ టెక్నికల్ హై స్టాండర్డ్స్ తో మెప్పించనున్నాయని సమాచారం. వరుణ్ తేజ్ ను ఇప్పటి వరకూ చూడని స్టైలిష్ లుక్ చూడొచ్చని అంటున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై ప్రముఖ నిర్మాత బి.వి.ఎస్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మిక్కి జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఇటీవల వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిల ఎంగేజ్మెంట్ గ్రాండ్ గా జరిగింది. వీరు గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ... ఇటీవల వీరు నిశ్చితార్థం చేసుకున్నారు. ఇక వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిలు ఒప్పుకున్న సినిమాలు అయిపోతే.. వీరి వివాహం గ్రాండ్ గా చేయనున్నారని సమాచారం.

# బంజారాహిల్స్‌లో బన్నీ.. మారేడుమిల్లిలో సుకుమార్..

## పుష్ప2 షూటింగ్ సంగతేంటి !



మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ ప్రాజెక్టుల్లో ఒకటి పుష్ప.. ది రూల్ పుష్ప..ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్టులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో అదరగొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కొన్ని రోజుల క్రితం మైత్రీ మూవీ మేకర్స్ ఆఫీసులో ఐటీ దాడుల నేపథ్యంలో షూటింగ్‌ను ఆపేశారన్న పుకార్లు తెరపైకి వచ్చాయి. అయితే మైత్రీ మూవీ మేకర్స్ మాత్రం ఇతర సినిమాల షూటింగ్స్‌పై ఫోకస్ పెట్టారట. మరి పుష్ప 2 షూటింగ్ ప్రస్తావన తెరపై రాగా.. మారేడుమిల్లి ఫారెస్ట్ ప్రాంతంలో షూటింగ్ కొనసాగుతున్న నేపథ్యంలో పుష్ప 2 చిత్రీకరణ నెమ్మదించిందన్న పుకార్లలో నిజం లేదని చిత్రయూనిట్ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే ప్రస్తుతం అల్లు అర్జున్ బంజారాహిల్స్ లో ఉన్నాడు. ప్రస్తుతానికి షూటింగ్స్ ఏమీ లేవు. అంతేకాదు ఆహా కోసం యాడ్స్ చేసే అసైన్‌మెంట్స్‌కు కూడా బన్నీ సంతకం చేశాడని సమాచారం. దీంతోపాటు ముంబై, హైదరాబాద్‌లో వెడ్డింగ్ ఈవెంట్స్ కు హాజరు కానున్నాడట. ఇవాళ రాంచరణ్–ఉపాసన కూతురును చూసేందుకు అపోలో ఆస్పత్రికి కూడా వెళ్లాడు బన్నీ.

బన్నీ వ్యక్తిగత కార్యక్రమాలతో బిజీగా ఉండటంతో మరి పుష్ప2 షూటింగ్ సంగతేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఇదిలా ఉంటే మరోవైపు అల్లు అర్జున్– రష్మిక మందన్నా త్వరలోనే పుష్ప 2 తాజా షెడ్యూల్‌లో జాయిన్ కాబోతున్నారని వార్తలు కూడా తెరపైకి వస్తున్నాయి. అల్లు అర్జున్ రానున్న రోజుల్లో ఎక్కువ సినిమాలు చేసేందుకు ప్రస్తుతం పలువురు దర్శకులతో కొత్త కథలను కూడా వింటున్నాడన్న టాక్ కూడా ఉంది.

మొత్తానికి బన్నీ పుష్ప 2 షెడ్యూల్‌లో ఎప్పుడు జాయిన్ అవుతున్నాడన్న దానిపై మేకర్స్ నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్. సీక్వెల్ ప్రాజెక్ట్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఫస్ట్ పార్టును మించిన బడ్జెట్‌తో వస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా మెరిసిన కన్నడ సోయగం రష్మిక మందన్నా రెండో పార్టులో కూడా సందడి చేయనుంది. పుష్ప.. ది రైజ్‌కు సూపర్ హిట్ ఆల్బమ్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే మేకర్స్ వెల్లడించారు.

# కామారెడ్డి జిల్లాలోనూ రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు



నిజామాబాద్, : ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా మరోసారి సత్తా చాటింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని సేకరించి టాప్‌లో నిలిచింది. 32 జిల్లాలతో పోలిస్తే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. కామారెడ్డి జిల్లాలోనూ గతంలో మాదిరిగానే జోరు గా కొనుగోళ్లు జరిగాయి. టాప్ 10 స్థానాల్లో కామారెడ్డికి చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఉభయ జిల్లాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియలో ముందంజలో నిలువడంతో ప్రభుత్వ యంత్రాంగం పనితీరుకు మరోసారి రాష్ట్ర స్థాయి లో గుర్తింపును తీసుకు వచ్చింది. వాస్తవానికి ధాన్యం సేకరణ ప్రక్రియ చాలా క్లిష్టమైన్నది. రైతుల నుంచి పంట దిగుబడులను సేకరించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు అనేకం. ఇందులో పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థలతో పాటు వ్యవసాయ, సహకార, రవాణా, రెవెన్యూ, పోలీస్ శాఖలు సైతం కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో పని చేస్తేనే ప్రక్రియ అన్నది ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రతి సీజన్‌లోనూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే అమ్ముకున్న ధాన్యం డబ్బులు నిర్ణీత వ్యవధిలోనే జమ అవుతుండడం విశేషం. కేసీఆర్ ఆదేశాలతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ యం త్రాంగాన్ని నిరంతరం సమన్వయం చేయడంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్ర శాంత్ రెడ్డి నిర్విరామ కృషి చేశారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టర్లను అప్రమత్తం చేయడం.. రైతులకు మేలు చేయడంలో మంత్రి చూపిన చొరవ అంతా ఇంతా కాదు. ఏటా సమన్వయ సమావేశాలతో ప్రభుత్వ యంత్రాంగానికి సలహాలు, సూచనలు అందిస్తూ వారికి అండగా నిలవడంతో ఆయా శాఖల అధికారులు సైతం ధైర్యంగా ముందుకు పోయారు. రాష్ట్ర స్థాయిలో సాంకేతిక సమస్యలు ఎదురైనా%కొ% మంత్రి ముందుండి వాటిని పరిష్కరించడం ద్వారా సమస్య అన్నదే ఈసారి కనిపించలేదు. రాష్ట్రంలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 5 లక్షల 85వేల 661 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడంతో నంబర్ వన్‌గా నిలిచింది. మొత్తం 33 మండలాల పరిధిలో 530 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో 467 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 65 ఐకేపీ, 5 మెప్మా, 11 వ్యవసాయ మార్కెట్లు, 386 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కేంద్రాలను తెరిచారు. వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లే కొనడం వెంటనే రైస్ మిల్లులకు తరలించడం, రైతుల ఖాతాల్లో మద్దతు ధరను జమ చేయడం కోసం పకడ్బందీగా వ్యవహరించారు.

2022 వానకాలం సమయానికి నిజామాబాద్ జిల్లాలో పౌరసరఫరాల సంస్థ మేనేజర్ లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు పోస్టుల్లోనూ సమన్వయంతో చక్కదిద్దడంలో డీఎస్‌వో చంద్రప్రకాశ్ సఫలం అయ్యారు.

ధాన్యం రవాణా విషయంలో గతంలో తలెత్తిన లోపాలను ఎక్కడికక్కడ సరిదిద్దడం ద్వారా ఇబ్బందులు తలెత్తలేదు. 79వేల 77 మంది రైతుల నుంచి 5లక్షల 85వేల 661 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా రూ.1204.36 కోట్లు చెల్లింపులు జరిపారు.

# ఆపదలో ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్



గంగాధర, : అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందిన వారికి సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేస్తూ ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురికి రూ. 11 లక్షల 57 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, బూరుగుపల్లిలోని నివాసంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కాగా, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో అర్హులందరికీ దళితబంధు యూనిట్లు అందిస్తామ ని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు తావులేదని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. చొప్పదండి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళిత వాడల్లో విద్యుత్ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com